

3వ పేజీలో...

# నకిలీల పై విచారణ

దిగి వచ్చిన సీడ్ కంపెనీ ప్రతినిధి

వార్తకు స్పందన

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 13, సెప్టెంబర్ 2023 16 పేజీలు



## ఖమ్మం కాంగ్రెస్ సమావేశం..

# రచ్చ.. రచ్చ

బీసీలకు సీట్లు కేటాయించాలని డిమాండ్

విహెచ్ ప్రసంగాన్ని అడ్డుకున్న కార్యకర్తలు

వారించిన భట్టి, రేణుక, పార్లమెంట్ అబ్జర్వర్

ఖమ్మం కార్పోరేషన్, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం రసాభాసగా ముగిసింది. ఈ నెల 17న హైదరాబాద్‌లో జరగనున్న విజయభేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం రచ్చరచ్చగా జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో



2వ పేజీలో...

## అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు

# శుభవార్త



9వ పేజీలో...

మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తూ జీవోజారీ


ఉద్యోగ విరమణ చేసే అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక ఆర్థిక సాయం

అంగన్వాడీలకు తెలంగాణలోనే అత్యధిక వేతనాలు

ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మంత్రి పువ్వాడ కృతజ్ఞతలు

తెలంగాణ రాష్ట్ర అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు 65 ఏళ్లకు ఉద్యోగ విరమణ అవకాశం కల్పిస్తూ, ప్రత్యేక ఆర్థిక సాయం కింద అంగన్వాడీ టీచర్‌లకు రూ.లక్ష, మినీ అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ హెల్పర్‌లకు రూ.50వేలు అందజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్‌లకు 50 ఏండ్ల వరకు రూ.2లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం, 50 ఏండ్లు దాటిన వారికి రూ.2లక్షల ఎక్స్ గ్రేషియా కల్పించారు. దురదృష్టవశాత్తు సర్వీస్‌లో ఉన్న అంగన్వాడీ టీచర్లు మరణిస్తే తక్షణ సాయం కింద రూ.20వేలు, హెల్పర్‌లకు రూ.10వేలు సాయం అందిస్తూ ప్రభుత్వం జీవోలు జారీచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

2 లో..



## ఫోక్సో కేసులో ఐదుగురికి 20 ఏళ్ల

# జైలు శిక్ష

కారేపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త ః

చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన యువకుడితో పాటు మరో నలుగురికి 20ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25వేల జరిమానా విధిస్తూ 1వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి కె ఉమాదేవి మంగళవారం తీర్పు వెలువరించారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం, భల్లూనగర్ గ్రామానికి చెందిన బాణోత్ లక్ష్మణ్(19) ఇంటి పక్కన ఉన్న 15 ఏళ్ల చిన్నారిపై కన్నేశాడు. ఇంటి నుండి ఎత్తుకెళ్లి బాలికపై అత్యాచారం చేశాడు. ఈ ఘటనకు సంబంధించి కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో 2021 ఫిబ్రవరి 1న బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. దర్యాప్తులో మొత్తం ఐదుగురు నిందితుల పాత్ర ఉండడంతో పకడ్బందీగా సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు రుజువు కావడంతో 1వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి జైలు శిక్ష, జరిమానా విధించారు. ఏ1 బాణోత్ లక్ష్మణ్(19) భల్లు నగర్

# హైదరాబాదులో సిడబ్ల్యూసి సమావేశాలు

2వ పేజీలో...

ఈనెల 17న కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభ

బిఆర్ఎస్ ప్రభుత్వంపై చార్జిషీట్

తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో గ్యారంటీ కార్డుల పంపిణీ

పాత్రికేయుల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి:

ఆల్ ఇండియా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు హైదరాబాదులో జరగనున్నాయని సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం



## ఏరియా వర్క్‌షాప్‌లో

# సరికొత్త దందా

నెలసరి మామూలు ఇవ్వకపోతే ఇక అంతే

తనవారే తనను ఇబ్బంది పెడుతున్నారు

సీనియర్ ఎలక్ట్రీషియన్‌ను ఇబ్బంది పెడుతున్న గుర్తింపు సంఘం నేత

కొత్తగూడెం-ప్రభాతవార్త:

"సింగరేణి సంస్థలో ఉద్యోగం వచ్చిందంటే ఎంతో అదృష్టం చేసుకొని ఉండాలి... అంటూ అధికారులు చెప్తుంటే... ఉద్యోగం పొందిన వారిలో కొంత మందికి తమ సీనియర్ల నుంచి ఒత్తిడి ఎక్కువై అసలు ఎందుకు ఉద్యోగం చేస్తున్నామా అంటూ అంతర్మథనం చెందుతున్నారు..." ఎవరో వేరే క్యాడర్ వారు అయితే ఏమైనా అనుకోవచ్చు కానీ ఒకే క్యాడర్‌లో పనిచేసే వారిపైనే ఒత్తిడి మరింతగా ఎక్కువైంది... ఇదంతా సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్‌లో




2వ పేజీలో...

# ఖమ్మం కాంగ్రెస్ సమావేశం రచ్చ.. రచ్చ

(మొదటి పేజీ తరువాయి..)

బీసీలకు సీట్లు కేటాయించాలని అన్నారు. దాంతో మరి కొంత మంది కార్యకర్తలు అసలు విహెచ్ ఎవరు ఆయనకు ఖమ్మం జిల్లాతో ఏం సంబంధం, ఇక్కడొచ్చి ఎందుకు రాజకీయం చేస్తున్నారంటూ పెద్ద ఎత్తున వాగ్వాదానికి దిగారు. అందులో కొణిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు విహెచ్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం గట్టిగా చేశారు. అదే సందర్భంలో రేణుకాచౌదరి వర్గానికి చెందిన శ్రీను తాను కూడా బీసీనేనని అయితే ఇక్కడ ఖమ్మం వచ్చి రాజకీయాలు చేస్తావా అంటూ విహెచ్‌ను ఉద్దేశించి అతను కూడా ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. వారితో మరి కొంతమంది గొంతు కలిపారు. విహెచ్ ప్రసంగాన్ని వేదిక వద్దకు వచ్చి మరీ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వేదిక పైనున్న కొందరు నాయకులు వారించే ప్రయత్నం చేసినా పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. అదే సందర్భంలో హాజరైన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలో ఏ వర్గం కార్యకర్తలు ఆ వర్గం నాయకునికి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కొంత మంది భట్టికి జై కొట్టగా మరి కొంత మంది రేణుకాచౌదరి నాయకత్వం వర్ధిల్లాలని, మరి కొందరు పొంగులేటి నాయకత్వం వర్ధిల్లాలని, రాయల నాగేశ్వరరావు నాయకత్వ వర్ధిల్లాలని అంటూ నినాదాలు చేశారు. దీంతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, రేణుకాచౌదరి కార్యకర్తలను వారించారు. అదే విధంగా పార్లమెంట్ అబ్జర్వర్‌గా వచ్చిన మహమ్మద్ ఆరిఫ్ ఆసిఫ్‌ఖాన్ కూడా కార్యకర్తలను సముదాయించే ప్రయత్నాలు చేశారు.

**ఖమ్మం జిల్లా అంటే రాహుల్‌గాంధీకి ఎంతో అభిమానం : అబ్జర్వర్**

గందరగోళం అనంతరం ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్‌గా వచ్చిన మాజీ మంత్రి మహమ్మద్ ఆరిఫ్ అసిఫ్‌ఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం ఇజల్లాలో కాంగ్రెస్ బలమైన పార్టీగా ఉందని, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అంటే రాహుల్ గాంధీకి, సోనియాగాంధీకి ఎంతో ఇష్టమని అన్నారు. 17న హైదరాబాద్‌లో జరిగే భారీ విజయభేరీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఇందుకోసం కాంగ్రెస్ శ్రేణులు గట్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కోసం ఆది నుంచి కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ విస్మరించబోదని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పట్ల ప్రజలకు అభిమానం పెరిగిన సందర్భంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పేర్కొన్నారు. పోలింగ్ బూత్ స్థాయి నుంచి కార్యకర్తలంతా పనిచేయాలని, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ తరుణంలో వర్గాలుగా విడిపోయి పనిచేస్తే నష్టం జరుగుతుందని, అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నందున పార్టీ కోసం అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు వర్గం ఎంటో, బలాలు ఎంటో మనలో మనం చూసుకోవచ్చు.

కానీ ఎన్నికల ముందు గొడవ పడటం మంచిది కాదని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షుడు మొహ్మద్ జావిద్‌తో పాటు పలువురు నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సభా ప్రాగణం గందరగోళంగా మారడంతో నేతల ప్రసంగాలు ముఖ్య కార్యకర్తలు పూర్తి స్థాయిలో వినకుండానే రసాభాసగా సమావేశం ముగిసింది.

# హైదరాబాదులో సిడబ్ల్యూసి

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి దిశా నిర్దేశం చేసే సిడబ్ల్యూసి చారిత్రక సమావేశం తెలంగాణ ఏర్పడిన తరావ్త హైదరాబాదులో తొలిసారిగా జరగబోతుందని ఆయన చెప్పారు. సిడబ్ల్యూసి ప్రాముఖ్యతను తెలియజేస్తూ దేశ స్వాతంత్ర ఉద్యమంపై ఎటువంటి వ్యూహాలు అనుసరించాలో నిర్ణయించింది సిడబ్ల్యూసి అన్నారు. దేశ అభివృద్ధి కోసం ఏ విధమైన పథకాలు ఏ విధమైన పాలనా విధానాలు అనుసరించాలో కూడా సిడబ్ల్యూసీ నిర్ణయిస్తుందని అన్నారు. అటువంటి అత్యంత ప్రాముఖ్యం కలిగిన సిడబ్ల్యూసి సమావేశం ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు హైదరాబాదులో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 17వ తేదీన హైదరాబాదులో భారీ బహిరంగ సభ విజయభేరి పేరుతో జరుగుతుందని, ఆరోజు పెద్ద ఎత్తున అతిపెద్ద ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆయన అనానరు. దేశ వ్యాప్తంగా ఉన్న సీఎల్పీ నాయకులు వివిధ రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ అతీరాత మహారధులు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేయతో పాటు తెలంగాణను ఇచ్చిన సోనియా గాంధీ రాహుల్ గాంధీతో సహా నేతలంతా హైదరాబాద్ చేరుకుంటారని, కేంద్రంలో కార్పొరేట్ శక్తులకు దేశ సంపాదన దోచి పెడుతున్న బీజేపీకి వ్యతిరేకంగా రాష్ట్రంలో దొరల పాలనను తలపిస్తున్న బిఆర్ఎస్ పాలనను అడ్డు తొలగించేందుకు అవసరమైన వ్యూహరచన ఈ సమావేశాల్లో జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి పోలింగ్ బూత్ స్థాయి నుంచి గ్రామం, మండలం, జిల్లా అన్ని ప్రాంతాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావానలి, అందుకు అవసరమైన కార్యచరణ నేటి నుంచే ప్రారంభించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక ఇన్చార్జిని ఏర్పాటు చేసి 17వ తేదీ లోపల ఆ ఐదు నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పులపై పొరపాట్లపై ఛార్జ్ షీట్ తయారు చేసి కాంగ్రెస్ కమిటీకి అందజేస్తారని ఆయన చెప్పారు.

**–ఇంటింటికి కాంగ్రెస్ పథకాల గ్యారంటీ కార్డు పంపిణీ**

ఇదిలా ఉంటే 17వ తారీఖు జరిగే భారీ బహిరంగ సభలోనే కాంగ్రెస్ తన డిక్లరేషన్‌లను ప్రకటిస్తుందని, వాటికి సంబంధించి ప్రజలకు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల లోపులో అమలు చేసే పథకాలకు సంబంధించి ఒక గ్యారెంటీ కార్డును రూపొందించి సోనియాగాంధీ విడుదల చేస్తారని తెలిపారు. 18వ తేదీన ఆ గ్యారెంటీ కార్డులను తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చిన కాంగ్రెస్ నేతలు అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి స్వయంగా అక్కడి స్థానిక నేతలతో కలిసి ఆ గ్యారెంటీ కార్డులను ప్రజలకు పంపిణీ చేస్తారని, ఇది ఒక బృహత్తర కార్యక్రమం అని బట్టి పేర్కొన్నారు.

**–బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే**

బిఆర్ఎస్ బీజెపికి బీ టీంగా పనిచేస్తుందని బట్టి విక్రమార్క పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక చట్టాలకు బిల్లులకు బిఆర్ఎస్ అనుకూలంగా ఓటు వేసిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు కూడా బిఆర్ఎస్ మీ ఓట్లతో గెలిచి పార్లమెంట్‌లోకి వెళ్లిన తర్వాత బీజేపీ ప్రవేశపెడుతున్న బిల్లులకు అనుకూలంగా ఓటు వేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ వైపు ప్రజల చూస్తున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని భట్టి ధీమా వ్యక్తం చేశారు.

**–జెండాలు మోసిన నిజమైన కార్యకర్తలను పార్టీ విస్మరించదు**

అనేకమంది కాంగ్రెస్‌లో గెలిచి అధికార పార్టీలోకి వెళ్లినప్పటికి, అనేక కష్టనష్టనఆటలకు ఓర్చి కాంగ్రెస్ పార్టీని మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన కార్యకర్తలకు పార్టీ న్యాయం చేస్తుందని భట్టి విక్రమార్క ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో చంద్రబాబు అరెస్టుపై స్పందించాల్సిందిగా అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఏ నేరం చేయని రాహూల్‌గాంధీపై హడావిడిగా తీర్పు ప్రకటించి ఎంపీ గుర్తింపును రద్దు చేసి ఆయన అధికార నివాసాన్ని కూడా ఖాళీ చేయించిన సంఘటన దేశమంతా చూసిందని, ఇటువంటి ఘనటలు కక్ష్య సాధింపు చర్యలే అవుతాయని ఆయన సమాధానం ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో కమ్యూనిస్టులతో పొత్తు అంశాన్ని ప్రస్తావించినప్పుడు ఆ పార్టీలు జాతీయ పార్టీలు అని జాతీయ స్థాయిలోనే పొత్తుల అంశం మాట్లాడతారని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ తరుపున వామపక్షాల్లో పొత్తును తాము కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

**–తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ పథకాలు ప్రచారానికే పరిమితం**

తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ బీసీల కోసం అమలు చేస్తున్న పథకాలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని పార్లమెంట్ పరిశీలకులు మొమమ్మద్ ఆరిఫ్ ఆసిఫ్ ఖాన్ ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇతర రాష్ట్రాల్లోని నాందేడ్ వంటి మహాసభల్లో మాట్లాడేటప్పుడు ఈ పథకాలపై గొప్పగా చెబుతున్నారని, కానీ ఇక్కడ ఆయా వర్గాలకు సంబందించిన కానీ రుణాలు కానీ ఎటువంటి సహాయ సహకారాలు అందించడం లేదని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వంపై అన్ని నియోజకవర్గాల నుండి స్వీకరించిన సమాచారంతో ఒక చార్జీషీట్‌ను సమర్పిస్తామని ఆయన చెప్పారు. పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఇంచార్జ్ ఓబేదుల్లా కొత్వాల్, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, టీపీసీసీ నాయకులు పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మొహమ్మద్‌జావేద్, వివిధ ప్రజాసంఘాల జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసులో ఐదుగురికి 20ఏళ్ల జైలు శిక్ష, జరిమాన

(మొదటి పేజీ తరువాయి..)

తండా, కారేపల్లి మండలం, ఏ2 బాణోత్ శ్రీను(43) భల్లూనగర్ తండా, కారేపల్లి మండలం, ఏ3 బాణోత్ సరోజ(40) భల్లూనగర్ తండా, ఏ4 తేజా వత్ దేవి(32) సారపాక గ్రామం, బూర్గంపాడు మండలం, ఏ5 అజ్మీరా లక్ష్మి (35), ఖానాపురం హవేలి, ఖమ్మం అర్బన్ మండలంగా నిర్ధారించారు. నిందితులకు శిక్ష పడటంలో కీలకపాత్ర పోషించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్త వెంకటేశ్వరరావు, ఇన్వెస్టిగేషన్ అధికారి ఎస్సై పి సురేష్, సీఐ బి శ్రీనివాసులు, ఎస్సై వి భద్రు నాయక్, హెచ్‌సీ కె మోహన్‌రావు, సీడీఓ టి వెంకటేశ్వరరావు, లీగల్ సపోర్ట్ ఆఫీసర్ ఎం ఉమారాణి, కోర్ట్ హోంగార్డు ఎమ్‌డీ యాకూబ్‌ను పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ అభినందించారు.

# విద్యార్థులు రాసిన సొంత ఊళ్ళ చరిత్ర

**ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త ః**



తెలంగాన సాహిత్య అకాడమి చేపట్టిన మనవూరు మన చరిత్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 2వేల గ్రామాల చరిత్ర నమోదు అయ్యిందని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు. ఒక సంవత్సర కాలంగా సాహిత్య అకాడమి డిగ్రీ విద్యార్దులచే సొంత ఊళ్ళ చరిత్రను రాయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అపూర్వమైన స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల విద్యార్థులు రాసిన 568గ్రామాల చరిత్రను కళాశాల ప్రిన్సిపాల్ డా॥ మొహమ్మద్ జాకీరుల్లా విద్యార్థులు కలిసి సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్దానిక ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన మనవూరు6 మనచరిత్ర ప్రాజెక్టులో జిల్లా కలెక్టరుతో కలిసి జూలూరు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జూలూరు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు, విద్యార్థులు సంయుక్తంగా జరిపిన కృషికి నిదర్శనంగా 2వేల గ్రామాల చరిత్రపూర్తి కావడం గర్వించదగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో తమ ఊరిపై ఉన్న అవగాహనను తెలపడమే కాకుండా వారిలో ఉన్న సృతజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ఈ కార్యక్రమందోహదపడిందని చెప్పారు. అనేక గ్రామాలలో విద్యార్థులు అధ్యాపకులు, సాహిత్య అకాడమీ భాగస్వామ్యంతో క్షేత్రస్దాయికి వెళ్ళి ఊరి విశేషాలను తెలుసుకుంటుంటే తెలంగాణలోని ప్రతి ఊరికి ఒక మహోజ్వల చరిత్ర ఉందని ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పినట్లయిందని వెల్లడించారు. నాటి వీరతెలంగాణ పోరాటంలో నేటి వేరు తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన తమ ఊరి త్యాగధనుల చరిత్ర విద్యార్థుల కలాల సాక్షిగా నమోదైయిందన్నారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ విద్యార్థులు 568 గ్రామాల చరిత్రను రాయడం ఒక నూతన చరిత్రకు శ్రీకారం చుట్టినట్లయ్యిందని ఇది గర్వించదగిన విషయమని తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టరు గౌతమ్ మాట్లాడుతూ.... చరిత్రను నిర్మిస్తున్న ప్రజలదే అసలు చరిత్ర అన్నారు. ఊరి చరిత్రను రాసిన వారిని ఊరు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందని ఆయన తెలిపారు. ఈ నాడు ఈ విద్యార్థులు రాసిన చరిత్ర భవిష్యత్తు తరాలకు గెజిటుగా మారుతుందన్నారు. తమ ఊరి చరిత్రలను రాసి చరిత్రలో తమ కంటూ ఒక అధ్యాయాన్ని రాసుకున్న విద్యార్థులు ధన్యులన్నారు. మీ ఊరి చరిత్రలను చూస్తే మీరే కనిపిస్తారని చెప్పారు. సాహిత్య అకాడమీ చేపట్టిన ఈ కార్యక్రమానికి అండగా నిలవడమే కాకుండా విద్యార్థులు రాసిన చరిత్ర పుస్తకాలను వెలుగులోకి తేవడానికి అన్ని విధాలుగా సహకరిస్తామని గౌతమ్ తెలిపారు. విద్యార్థులు రాసిన 568గ్రామాల చరిత్ర ప్రతులను కళాశాల ప్రిన్సిపాల్ మొహమ్మద్ జాకీరుల్లా సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, కలెక్టర్ గౌతమ్‌లకు అందజేశారు. ఈ సభలో డా॥ బివీరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా॥ టి జీవన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్, డా॥ సీతారం, డా॥ మిల్టన్, చరిత్ర శాఖాధ్యక్షులు, డా॥ జె రమేష్, తెలుగు శాఖాధ్యక్షులు డా॥ సర్వేశ్వరరావు, కామర్స్ విభాగాధ్యక్షులు డా॥ వరలక్ష్మి, ఆంగ్ల శాఖాధ్యక్షులు అత్రోట సాంబశివరావు, హిందీ శాఖాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్‌షాప్‌లో సరికొత్త దందా...

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్న ఏరియా వర్క్‌షాప్‌లో జరుగుతున్న దందా... అమాయకులైన ఉద్యోగులను చూసి తమ అధికార బలంతో వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ వారం వారం వారి నుంచి డబ్బులు వసూలు చేసుకొని తమ పబ్బం గడుపుతున్నారు. లక్షరూపాయలు సంపాదించే జీతగాడు అయినా కానీ వారు చెప్పినట్లు చేయకపోతే ఉద్యోగం నుంచి తీయిస్తామంటూ బెదిరిస్తూ మందు, పార్టీలకు డబ్బులు తీసుకుంటూ నానా రభస చేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు....

"సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘంగా గెలిచి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ప్రమాణం చేసిన నాయకుడే ఇప్పుడు కార్మికులకు తలనొప్పిగా మారాడనే ఆరోపణలు వినపిస్తున్నాయి... ఏరియా వర్క్‌షాప్ టీబీజీకేఎస్ నాయకుడు నియంతలా వ్యవహరిస్తున్నాడని చెప్పుకుంటున్నారు... సినిమా స్టైల్‌లో బెదిరింపులకు పాల్పడుతున్నాడు... అయితే గుర్తింపు సంఘం నేత కావడంతో తాను చెప్పినట్లు చేయకపోతే తన ఉద్యోగం ఎక్కడ తీయిస్తారో అంటూ భయభ్రాంతులకు గురై వారం వారం వారు చెప్పినట్లు చేస్తున్నాడు. కేవలం యూనియన్ నాయకుడే కాదండోయ్ ఇందులో మరో వ్యక్తి కూడా ఉన్నారు... అతనే సూపర్‌వైజర్.. వీళ్లిద్దరు కలిసి గత ఏడాదిన్నరగా ఇబ్బందులకు గురి చేస్తూ ఒక ఎలక్ట్రీషియన్ టెక్నీషియన్ నుంచి మందు, బియ్యాని తెమ్మని, అలాగైతే నిన్ను విధుల్లోకి తీసుకుంటామని, లేకపోతే అధికారులకు చెప్పి నిన్ను విధుల నుంచి బహిష్కరిస్తామని బెదిరిస్తున్నారు...

"– మర్యాదచేసి కౌన్సిలింగ్ ఇచ్చిన కుటుంబ సభ్యులు...!?

సుమారు ఏడాదిన్నరగా తన తండ్రి ప్రవర్తనలో మార్పు రావడం, ఏదో తెలియని దిగులుతో ఉండటం, మునుపటి వలే తమతో సంతోషంగా లేకపోవడంతో, కుటుంబ సభ్యులతో సరిగా కలవకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు ఆరా తీశారు. ఎప్పటిలాగే మొన్న ఆదివారం నాడు కొత్తగూడెం బైపాస్ రోడ్‌లో ఉన్న ఓ దాబా వద్ద సదరు నాయకుడితో పాటు సూపర్‌వైజర్‌కు మందు, బిర్యాని పార్టీ ఇచ్చాడు. అయితే ఆ సమయంలో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా సదరు ఎలక్ట్రీషియన్ జరిగిన విషయాన్ని మొత్తం చెప్పేశాడు. ఏడాదిన్నరగా తనను ఎన్నెన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేశారో అంతా చెప్పేశాడు. ఇప్పటి వరకు పార్టీల రూపేణా తన వద్ద సుమారు రూ.5 లక్షల వరకు స్వాహా చేసినట్లు తెలుస్తోంది. తనకు వచ్చే జీతంలో ప్రతీ నెలా సగం వరకు వీళ్ల జల్సాలకు ఇవ్వక తప్పడం లేదు. అయితే కుటుంబ సభ్యులు కూడబలుక్కొని సోమవారం సదరు నాయకుడిని, సూపర్‌వైజర్‌ను తమ ఇంటికి ఆహ్వానించారు. మందు, చికెన్ ఫుల్ పార్టీ ఇచ్చారు. ఫుల్‌గా తాగిన తర్వాత కుటుంబ సభ్యులంతా ఏకమయ్యారు... "అసలు మీ సమస్య ఏంటి... మా నాన్నను ఎందుకు హింసిస్తున్నారు.. మేం చేసిన తప్పేంటి అంటూ గట్టిగా నిలదీశారు.. మీకు మా నాన్న ఎందుకు పార్టీ ఇవ్వాలి.. ఎందుకు మా నాన్న జీతం డబ్బులు సగం వరకు మీరే ఖర్చు చేస్తున్నారంటూ ఎడాపెడా తిట్టేశారు..." దీంతో వారు మొహం చెల్లక వెళ్లిపోయినట్లు తెలుస్తోంది.

"ఈ విషయంపై యాజమాన్యం దృష్టి సారించాలని, అమాయకుడైన తమ తండ్రిని ఇబ్బందులకు గురి చేస్తూ డబ్బులు ఖర్చు చేయించిన సదరు నాయకుడు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకోవాలని, మరలా ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలంటూ బాధిత కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు."

# నకిలీల పై విచారణ .... దిగి వచ్చిన సీడ్ కంపెనీ ప్రతినిధి



## వార్తకు స్పందన

సత్తుపల్లి, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త): తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రియల్ డవలప్మెంట్ కార్పొరేషన్ (టీఎస్ ఆగ్రోస్) అధిక దిగుబడులు వస్తాయని, రైతులకు అంటగట్టిన వరుణ్ కంపెనీ 1061 వరి వంగడం విత్తనం రైతులను నట్టేట ముంచడంతో సత్తుపల్లి, కొత్తూరు గ్రామాలకు చెందిన ఎం. సోమిరెడ్డి,పి సుధాకర్, యలమల శ్రీనివాసరెడ్డి, కర్నాటి వెంకట నారాయణరెడ్డిలు జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వరుణ్ వరి వంగడం విత్తనం అధిక దిగుబడులు వస్తాయని పై గ్రామాలకు చెందిన రైతులు టీఎస్ ఆగ్రోస్ డీలర్ల మాటలు విని సాగు చేస్తే 120 రోజులకు వరి కంకులు రావాల్సి వుండగా, 90 రోజులకే వరి ఈని ఇవి కూడా 50 శాతమే రావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో లబోదిబో మంటూ రోధ్దున పడ్డారు.ఒకే సారి వేసిన వరి ఒకే సారి మొత్తం ఈనాలి . లేదంటే లేకుండా ఉండాలి. సగం కంకులు వచ్చేటప్పటికీ ఈ విత్తనాలు నకిలీలు అని రైతులు ఆందోళన చెందుతూ రోడ్డున పడ్డారు. రైతులకు జరిగిన అన్యాయాన్ని వార్త దిన పత్రికలో మంగళవారం " సత్తుపల్లిలో నకిలీ విత్తనాల కలకలం ... రైతులను నట్టేట ముంచిన వరుణ్ కంపెనీ వరి విత్తనం " అనే శీర్షికన ప్రచురితమైన నేపథ్యంలో వార్తకు స్పందించి మంగళవారం కరీంనగర్కు చెందిన వరుణ్ కంపెనీ ప్రతినిధి ఎ.మహేందర్ మంగళవారం సత్తుపల్లికి చేరుకోగా, ఈయనతో పాటు సత్తుపల్లి వ్యవసాయశాఖ ఏడిఏ యు. నర్సింహారావు మరియు వై. ఏవో శ్రీనివాసరావులు పైన తెలిపిన రైతులు సాగు చేసినటువంటి వరి పొలాలను పరిశీలించారు. రైతులు సాగు చేసిన ఈ వరి పొలంలో సగం సగం వచ్చిన కంకులను పరిశీలన నిమిత్తం శాంపిల్స్ ను సేకరించి వరంగల్ ల్యాబ్కు పంపనున్నారు. ఈ వరుణ్ కంపెనీ 1061 సీడ్ బ్యాగ్లు సత్తుపల్లితో పాటు గంగారం, మర్లపాడు ప్రాంతాలకు 165 బ్యాగ్లను సప్లయ్ చేయడం జరిగింది. ఆయా ప్రాంతాల రైతులు తీసుకెళ్లి సాగు చేసిన వరి పొలాలను కూడా పరిశీలన చేసి ఈఈ విత్తనాలు ఏ ఏ లాట్‌లలో ఈ బ్యాగ్ల విత్తనాలు వచ్చాయో పరిశీలన చేసిన కంపెనీ ఎండి. దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ప్రతినిధి మహేందర్ రైతులకు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ వేలాది రూపాయలు పెట్టుబడ్డి అందినకాడికి డబ్బును తీసుకొచ్చి ఎంతో ఆశతో పంట సాగు చేసినటువంటి రైతులకు ఈ వరుణ్ వంగడం విత్తనం అన్ని విధాలుగా నష్టపరిచిందని, మాకు సంపూర్ణ న్యాయం చేయాలని పై గ్రామాలకు చెందిన రైతులు అధికారులు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను వేడుకుంటున్నారు.

# ముగ్గురు డీజిల్ దొంగలు అరెస్టు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :: దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం ములకపాడు గ్రామాల వద్ద గత జులై నెలలో లారీలలో డీజిల్‌లను దొంగలిస్తున్న ముగ్గురు దొంగలను దుమ్ముగూడెం పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మంగళవారం దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా ఉండడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా లారీల్లోని డీజిల్‌ను దొంగలించి అమ్ముకుంటున్నామని నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ ముగ్గురు వ్యక్తులు దుమ్ముగూడెం మండలం దబ్బనూతుల గ్రామానికి చెందిన తెల్లం నాగరాజు, ములకలపల్లి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సోయం సింగరాజు, పొడియం రమేష్‌లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.15వేలు స్వాధీన పరుచుకుని రిమాండ్‌కు పంపనున్నట్లు దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు తెలిపారు.

# టీడీపీ రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



సారపాక, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం, ఐటీసీ టిఎన్‌టియుసీ ఆధ్వర్యంలో సారపాక సెంటర్ నందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభమాయ్యాయి. ఈ కార్యక్రమానికి టీఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, పినపాక నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణ దొర, బూర్గంపహాడ్ తెలుగుదేశం అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, ఐటీసీ టీఎన్‌టీయుసీ అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, గల్లా నాగభూషయ్య, నెల్లెం భాస్కరరావు ఆధ్వరనయలో ప్రారంభించారు. ఈ సందర్భ:ంగా పోటు రంగారావు మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయించిందని, అవినీతి చక్రవర్తి జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారని తెలియజేశారు. మంగళవారం దీక్షలో కాకర్ల సత్యనారాయణ, గల్లా నాగభూషయ్య, సిహెచ్.వెంకటేశ్వర్లు, బత్తుల నాగేశ్వరరావు, మాదినేని నాగేశ్వరరావు, కట్ల శ్రీనివాసరావు, కుందేటి శ్రీనివాసరావు, నిమ్మల నరసింహారావు, తోట శివయ్య దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, టీఎన్‌టీయుసీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టౌన్ కమిటీ ఎన్నిక



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఉన్న మార్కెట్ యార్డులో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్థాయి నాయకులు డిసిసి అధ్యక్షుడు ఆదేశం మేరకు బూర్గంపహాడ్ గ్రామ కాంగ్రెస్ కమిటీ కొరకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బూర్గంపహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మంద నాగరాజు అధ్యక్షుడుతో పాటు 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కార్యనిర్వాహక అధ్యక్షులుగా దేగల ధర్మయ్య యాదవ్, శనగ కిషోర్, ప్రధాన కార్యదర్శులుగా గండె వెంకన్న, ఎస్‌కే.మహబూబ్ పాషా, కోశాధికారులుగా ప్రభాకర్, ఆరిఫ్, ఉపాధ్యక్షులుగా చిప్పా రాజు, పుట్టి వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా దేగల వీరభద్రం, చంచలపు లక్ష్మణ్, దుర్గా, నాగరాజు, రఫిక్, పుల్లారావు యాకూబ్, జానీ శంకర్, ప్రచార కార్యదర్శిగా నాగ మురళి, తిరుమలరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో భజన సతీష్, కైపు శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి సాంబ, నయీం, పెంటింగ్ పాషా, హుస్సేన్, సత్తివందు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి గెలిపించాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి



వైరా,సెప్టెంబర్12,(ప్రభాతవార్త): వైరా మండల పరిధిలోని జింకలగూడెం, రెబ్బవరం గ్రామాల మధ్య ఓ వ్యక్తి అనుమానస్పదం మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి కొణిజర్ల గ్రామానికి చెందిన నాగభూషణంగా గుర్తించారు. రోడ్డుపై ఉన్న వ్యక్తిని గుర్తించిన ఆటో డ్రైవర్, ప్రయాణీకులు ఆ వ్యక్తిని పరిశీలించేలోపే మృతి చెందాడని తెలుసుకొని వైరా పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు.

## కోణార్క్‌లో 40 కేజీల గంజాయి స్వాధీనం



మధిర, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త) ఖమ్మం ఎక్సైజ్ శాఖ, రైల్వే పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కోణార్క్ రైలులో మంగళవారం నిర్వహించిన సోదాల్లో సుమారు 40 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం ఎక్సైజ్ డిసి జనార్ధన్‌రెడ్డి, ఏసి గణేష్ ఆదేశానుసారం, ఎఇఎస్ తిరుపతి ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ఖమ్మం, టాస్క్‌ఫోర్స్ టీం ఖమ్మం, మధిర ఎక్సైజ్ టీం, ఆర్‌పిఎఫ్ ఖమ్మం వారి సహాయంలో కోణార్క్ రైలును మధిర నుంచి ఖమ్మం వరకు తనిఖీలు చేగా అనుమానాస్పదంగా ఉన్న బ్యాగ్స్‌లో 40 కేజీల ఎండు గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ బ్యాగ్స్ ఎవరివి అనే విషయంపై అధికారులు విచారిస్తున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 6 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ దాడులలో ఎఇఎస్ తిరుపతి, సీఐలు సర్వేశ్వర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్, ఖమ్మం), ప్రసాద్ (మధిర), ఎస్‌ఐలు చంద్రశేఖర్, అప్పారావు, ప్రసన్నకుమార్ (రైల్వే అధికారి), సిబ్బంది వలరాజు, సుధీర్, హరీష్, హన్మంతరావు, వెంకటేష్, రియాజ్, ముస్తఫా, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## సాయికుమార్‌కు సీపీయం ఘననివాళి



భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త) : సీపీఐ భద్రాచలం పట్టణ నాయకులు బల్లా సాయికుమార్‌కు సీపీయం భద్రాచలం నియోజకవర్గ కమిటీ నివాళులు అర్పించింది. సాయికుమార్ పార్థివ దేహానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే.రమేష్, కో.కన్వీనర్ కారం పుల్లయ్యలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సీపీయం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, ఎం.బి.నర్సారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పి.సంతోష్‌కుమార్, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, లక్ష్మణ్, నాగరాజు, ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# తాంబూలాల కోసం తరలి వచ్చిన భక్తజనం

**-శ్రావణమాసం చివరి మంగళవారం శ్రీముత్యాలమ్మవారిని దర్శించుకున్న అమ్మవారి భక్తులు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ తాంబూలాలు తీసుకునేందుకు భక్తజనం దుమ్ముగూడెంలో అమ్మవారి దేవాలయానికి మంగళవారం భారీగా తరలి వచ్చారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి మంగళవారం రోజున శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ఆడపడుచులకు అమ్మవారి తాంబూలం (పసుపు, కుంకుమ, గాజులు, రవికలబట్ట) అమ్మవారి వద్ద పూజలు నిర్వహించి ఆడపడుచులకు అందించే ఆనవాయితీ వస్తుంది. ఈ క్రమంలో మంగళవారం శ్రావణమాసం చివరి మంగళవారం అవ్వడం వల్ల అమ్మవారి దేవాలయంలో శ్రీముత్యాలమ్మ వారికి నూతన పట్టువస్త్రములతో



పూలమాలలతో అలంకరించి మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, మంత్రోచ్చరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తాంబూలాలను అందుకునేందుకు ఉదయం నుండే భారీగా భక్తులు దేవాలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంకు వచ్చిన ఆడపడుచులకు ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి తాంబూలాలను అందజేశారు. అనంతరం భక్తులు ఇచ్చిన ఆర్థిక సహాయంతో భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి మహిళా భక్తులు అమ్మవారి తాంబూలాలను అందుకునేందుకు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**-అమ్మవారిని దర్శించుకున్న డా.తెల్లం వెంకట్రావు దంపతులు**

దుమ్ముగూడెం గ్రామంలోని వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారిని బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు దంపతులు మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంకు వచ్చిన డా.తెల్లం వెంకట్రావు దంపతులను ఆలయ కమిటీ సాదరంగా ఆహ్వానించి అమ్మవారి దర్శనం చేయించారు. ఎంతో పేరు ప్రసిద్దిగాంచిన శ్రీముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా డా.తెల్లం వెంకట్రావు అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని, ఆయన ఆకాంక్షించారు.

## అంగన్వాడీల సమ్మెకు
# సిపిఎం సంపూర్ణ మద్దతు

**-తాళాలు పగలగొట్టే అధికారుల చర్యలకు ప్రజలు అడ్డుకోవాలని సిపిఎం పిలుపు**

**చర్ల ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రం లో ఎంపీలు, ఎమ్మెల్యేలకు మంత్రులకు రూ.3 లక్షల నుంచి ఐదు లక్షల పైచిలుకు వేతనాలు నెలకు రూ.లక్షపైగా మాజీ ఎమ్మెల్యేలకు పెన్షన్లు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ద్వారా పేద ప్రజలకు సేవలు అందిస్తున్న, అనేక ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు, మినీ టీచర్లు హెల్పర్లకు ఎందుకు కనీస వేతనం 26వేలు ఇవ్వడం లేదని సిపిఎం చర్ల మండల కార్యదర్శి కారం నరేష్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. 70 వేల మంది అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తుంటే వారి సమస్యలను ప్రభుత్వం ఎందుకు పరిష్కరం చేయడం లేదని ప్రశ్నించారు. అంగన్వాడీల సమ్మెకు చర్ల మండల సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని పేర్కొన్నారు. రెండవ రోజు పార్టీ నాయకత్వం అంగన్వాడీల సమ్మె శిబిరం వద్దకు వెళ్లి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా కారం నరేష్ మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లు, మినీ టీచర్లు, హెల్పర్లు సమ్మె విచ్ఛిన్నం చేయడం కోసం ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యపూరితమైన చర్యలను తీవ్రంగా ఖండించారు. తాళాలు పగలగొట్టి అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించాలని అధికారుల ఆదేశాలను అటువంటి ప్రయత్నాలను అన్ని గ్రామాలలో ప్రజలు అడ్డుకోవాలని, సమ్మెకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, బందెల చంటి, దొడ్డి హరినాగవర్మ, నాయకులు సోడి నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు నల్లగట్ల మూర్తి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో విధికుమార్‌బిర్డి ఐపీఎస్,ఐజీఎస్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారిని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జార్ఖండ్ రాష్ట్ర సెక్టార్ హెడ్ క్వార్టర్స్ విధికుమార్‌బిర్డి ఐపీఎస్, ఐజీఎస్ దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన సిబ్బంది దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా దేవస్థానంలోని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రూ.50,001లను కొవ్వూరు వాస్తవ్యులు చేజర్ల కొండారెడ్డి, ఇందిరమ్మ దంపతులు విరాళంగా సమర్పించారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. అనంతరం అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## బీజేపీ నాయకుని మరణం తీరని లోటు

**సారపాక, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ గాంధీనగర్ సీనియర్ బీజేపీ నాయకులు చుక్కపల్లి గోపాల్‌రావు అకాల మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు భౌతికకాయానికి నివాళలు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ వారి పార్థివదేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాంనాయక్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసరెడ్డి, గుగులోత్ బాలునాయక్, మండల అధ్యక్షుడు సాయి, శ్రీను, పార్థివ దేహానికి నివాళులు అర్పించి మనోధైర్యం కల్పించారు.



## అంగన్‌వాడీ టీచర్‌లకు అండగా బీఎస్పీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**



అంగన్‌వాడీ టీచర్‌లు చేస్తున్న సమ్మెకు డిమాండ్ చేస్తున్న న్యాయమైన సమస్యల పరిష్కారానికి బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు అంగన్‌వాడీ టీచర్‌లకు భరోసా ఇచ్చారు. ఇంటింటికి బీఎస్పీ, గడపగడపకు ఆర్ఎస్‌పీ కార్యక్రమంలో భాగంగా లక్ష్మీనగరం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహిస్తూ మంగళవారం అంగన్‌వాడీ టీచర్ల సమ్మెశిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ .. అంగన్‌వాడీ టీచర్‌లు న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ హామీ ఇచ్చినట్లు నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి, జిల్లా అధ్యక్షుడు ఇర్పా రవికుమార్, నల్లగట్ల రఘు, కే.వెంకటరమణ, దామోదర్‌రావు, నరేష్, వీసంపల్లి నర్సింహారావు, సోడి వీరాస్వామి, కూరపాటి వీర్రాజు, జీ.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్య పరిష్కారాలకు పోరాటాలే శరణ్యం

**-భారీ ప్రదర్శన**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**

అంగన్‌వాడీ టీచర్‌ల, హెల్పర్‌ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు గత రెండు రోజులుగా సమ్మె బాటను పట్టారు. దుమ్ముగూడెంమండలంలో సమ్మె శిబిరాన్ని ఆ సంఘం నాయకులు కారం పుల్లయ్య, నరాటి ప్రసాద్‌లు సందర్శించి మాట్లాడుతూ .. రాష్ట్రంలో దాదాపు 90 శాతం అంగన్‌వాడీ కేంద్రాలు సమ్మెతో మూతబడ్డాయని, జిల్లాలోని



2800ల మంది సమ్మె చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మంత్రి సత్యవతిరాథోడ్, కమీషనర్, పీడీ, సీడీపీవోలు, సూపర్‌వైజర్‌లు అంగన్‌వాడీ టీచర్‌లు సమ్మెకు వెళ్ళకుండా అనేక వేధింపులకు గురి చేస్తున్నారని, కార్యదర్శులతో సెంటర్ తాళాలు పగులకొట్టి అంగన్‌కేంద్రాలను స్వాధీనం చేసుకుంటూ దోపిడి దొంగల్లా ప్రభుత్వం తయారైందని వారు విమర్శించారు. అంగన్‌వాడీ టీచర్‌లకు కనీస వేతనం రూ.26వేలు, పెన్షన్ రూ.10వేలు, గ్రాడ్యూటీ రూ.10లక్షలు, కారుణ్య నియామకాలు, హెల్త్‌కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి శ్రీధర్, యాస నరేష్, ఈ.మల్లికార్జున్, రామిరెడ్డి, చిన్నారి, రత్నకుమారి, నర్సమ్మ, కృష్ణవేణి, కమలాదేవి, బేబి, గజలక్ష్మి, బుచ్చమ్మ, సరోజిని, శీలం లక్ష్మి, నిమ్మల మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

## - ఏఐసిసి సభ్యుడు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



*మధిర, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

ప్రజలకు సంక్షేమ పాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఏఐసిసి సభ్యుడు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డిఅన్నారు. మంగళవారం మండల పరిధిలోని మడుపల్లిలో బూత్ కమిటి సభ్యులతో మండల ఇంఛార్జి బండారు నరసింహారావుతో కలిసి ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిస్తే రాష్ట్ర రైతాంగానికి మేలు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ రైతు భరోసా కింద ఏకకాలంలో రెండు లక్షల ఋణమాఫీ చేస్తామని తెలిపారు. పంటలకు మెరుగైన గిట్టుబాటు ధరను కల్పించడమే కాకుండా, చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతును రాజుగా మారుస్తామని హామి ఇచ్చారు. రైతు డిక్లరేషన్‌తో పాటు యూత్ మహిళ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టిల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకమైన ప్రణాళికతో ఎన్నికల వాగ్దానాలను చేసిందని, వీటిని అమలుచేసి తీరుతామని అన్నారు. మధిర నియోజకవర్గంలో ప్రజల సంక్షేమానికి కృషిచేసిన ఎమ్మెల్యే, సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్కను మరో మారు గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో తూమాటి నవీన్‌రెడ్డి, ఆదూరి శ్రీనివాస్, కరివేద రాంబాబు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పగడాల జితేంద్ర కుమార్, ధర్మపురి నరసింహారావు, చింతల రాము, మల్లవరపు అప్పారావు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి



*మధిర, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు డిమాండ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షలు రెండో రోజు మంగళవారం శిబిరానికి సంఘీభావంతో పాటు ఉద్యమానికి మద్దతు తెలిపిన అనంతరం రాంబాబు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే వర్గీకరణ చేస్తామని చెబుతున్న అధికార పార్టీల నాయకుల మాటలు అన్నీ నీటి మూటలుగానే మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధిక సామాజికవర్గం కలిగిన మాదిగలు కోరుతున్న ఈ న్యాయమైన అంశాన్ని ఈ నెల 18 నుండి 22 వరకు జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో అధికార పార్టీ నాయకులు ఈ అంశం మీద చర్చించి, వర్గీకరణ చేసే విధంగా మాట్లాడాలన్నారు. రిలే నిరాహార దీక్షకు పూర్తి మద్దతు ఇస్తూ అన్ని విధాలా అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు కూరపాటి సునీల్, కనకపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లపాడులో డీవాటరింగ్

*బోనకల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



మండలంలోని ఆళ్లపాడులో డివాటరింగ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.అశోక్, సర్పంచ్ మర్రి తిరుపతిరావులు పాల్గొని గ్రామంలోని ఇండ్లల్లో లార్వా తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు లేకుండా, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. డ్రైనేజీలో దోమలు పెరగకుండా తిమేపాస్ మందును స్ప్రే చేయించారు. వాడుకునే నీటి కోసం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. డ్రైనేజీలో దోమలు పెరగకుండా ఆశా వర్కర్లకు, అంగన్‌వాడీలకు సూచనలు ఇచ్చారు. దోమల వల్ల వ్యాధులు ప్రబలుతాయని, ముందస్తు నివారణా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిఇంట్లో లార్వా పెరగకుండా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరశురాం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 14న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



*బోనకల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అనేక సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 14న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు రామాపురం సిపిఎం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి, దళితబంధు, బిసిబంధు, మైనార్టీ బంధు, పథకాలు గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకు అందేలా గ్రామసభల ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామాపురం గ్రామశాఖ కార్యదర్శి కొమ్మినేని నాగేశ్వరరావు, ముష్టికుంట్ల సొసైటీ డైరెక్టర్ మామిళ్ల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కొండ నాగేశ్వరరావు, కెవిపిఎస్ మండల కార్యదర్శి గార్లపాటి రమేష్, నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు, బంధం వెంకటేశ్వరరావు, యడ్లపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయసా ్వమి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతలు చీదెళ్ల కృష్ణమూర్తి, సుబ్బరత్నమ్మల మనుమరాలు చైత్రశ్రీ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు వెంకట సురేష్, లక్ష్మి చంద్రిక, సాంబశివరావు, ఉమామహేశ్వరి, సతీష్, అన్నపూర్ణ, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఓరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షలో భాగంగానే చంద్రబాబు అరెస్టు

*కోదాడ రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

టిడిపి అధినేత చంద్రబాబునాయుడిపై అక్రమ కేసులు బనాయించి రిమాండ్‌కు తరలించడం దురదృష్టకరమని పలువురు టిడిపి నాయకులు అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మంగళవారం పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో మాజీ పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో కలిసి నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించిన జగన్ తాను అవినీతిపరుడు కాబట్టే అందరిపై అదే ముద్ర వేయాలనే ఆలోచనలో ఉన్నారన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారని ఏపీ పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారి విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే చంద్రబాబును వ్యక్తిగతంగా దెబ్బతీయాలని జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ రాష్ట్ర నానాయకులు నంబూరు సూర్యం, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, పిడతల శ్రీనివాసరావు, పిట్టల శోభన్‌బాబు, పల్లపు నాగేశ్వరరావు, సోమపంగు సహదేవ్, రేవంత్‌రెడ్డి, ఏటుకూరు సురేష్, వట్టికూటి సైదయ్యగౌడ్, ముండ్రా రవి, హబీబ్, బాబా, కొత్త రాంబాబు, సజ్జ రామ్మోహన్‌రావు, కొల్లు సత్యనారాయణ, చల్లా బాబు, దామరచర్ల వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

*మునగాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

జిల్లా ఉత ్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానం పొందిన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జాఫర్‌ను మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శాలువాలు, పూలమాలలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## బోనకల్ కాంగ్రెస్‌కు షాక్

### రాపల్లిలో 35 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



*బోనకల్ ప్రభాతవార్త*

బోనకల్ మండలంలోని రాపల్లి గ్రామంలో కాంగ్రెస్ మరియు వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో 35 కుటుంబాలు చేరాయి. వారికి జడ్‌పి చైర్మన్ లింగాల కమల్‌రాజు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి మధిర నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి పెద్దఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. దీనిలో భాగంగా రాపల్లిలో కాంగ్రెస్, మరియు వివిధ పార్టీల నుంచి 35 కుటుంబాల వారు బిఆర్ఎస్‌లో చేరినట్టు తెలిపారు. పార్టీలో చేరిన వారు, పాతవారు కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి

*మునగాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

ప్రొహిబిటేట్ తొలగించి రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ అయిన రైతులు కొత్త రుణాలు తీసుకొనుటకు ప్రొహిబిటేట్ అని చూపిస్తున్న కారణంగా రైతులు కొత్త రుణాలు తీసుకునే అవకాశం లేకుండా పోతుందన్నారు. వెంటనే ప్రొహిబిటేట్ తొలగించి రుణాలు ఇవ్వాలన్నారు. యూరియా రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, ఇంకా చాలా మంది రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, చంద్రయ్య, స్టాలిన్‌రెడ్డి, ఎస్‌కె సైదా, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం పాల్గొన్నారు.




## కొత్తగూడెంలో పగటి వేషగాళ్లకు చోటు లేదు : ఎమ్మెల్యే వనమా

**- రూ.6 కోట్ల నిధులతో**

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*
అభివృద్ధి నిరోధకులకు, పగటి వేషగాళ్లకు, కపట నాటకాల రాయుళ్లకు కొత్తగూడెంలో చోటు లేదని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 2,3,4,12,18 వార్డుల్లో రూ.6 కోట్ల నిధులతో ఆయన అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఏం అభివృద్ధి చేశారని, ఎన్నడు ప్రజలకు సేవ చేశారని, ఎందుకు ముందుకు వస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. నేను 40 సంవత్సరాల నుంచి కొత్తగూడెం ప్రజలకు అందుబాటులో ఉన్నానని



అన్నారు. ఓడినా గెలిచినా ప్రజలతోనే ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గిరినులు గిరి వికాసం సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో

*ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*
ఇల్లెందు మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజనులైన రైతులకు గిరివికాస్ పథకం కింద రైతులకు బోరు సౌకర్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ధరఖాస్తు కావాల్సినటువంటి అర్హత పత్రాలు ఉపాధి హామీ జాబ్ కార్డు రైతు పట్టాదారు పాస్ పుస్తకం, ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాదారు పాస్ పుస్తకం, రైతు కుల ధృవీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, సంబంధిత భూమి ఆధారాలను ల్యాండ్ కంపార్ట్‌మెంట్ సర్టిఫికెట్ వీఆర్‌వో ద్వారా ధృవీకరించి ఉండాలని, బోర్‌వెల్ యూజర్ గ్రూపులో సభ్యులు ఉండాలని, మండలంలో ఉన్నటువంటి ప్రతీ పంచాయతీకార్యదర్శులకు ఈ ధృవపత్రాలను సమర్పించాలని ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు.

## కార్మిక నాయకుడికి అసెంబ్లీ సీటు కేటాయించాలి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*



సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం నాయకుడు జనక్ ప్రసాద్‌కు కాంగ్రెస్ పార్టీ నుంచి రామగుండం అసెంబ్లీ సీటు కేటాయించాలని ఆ సంఘం జనరల్ సెక్రటరీ త్యాగరాజు అధిష్టానాన్ని కోరారు. మంగళవారం కొత్తగూడెంలోని ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కార్మికులకు జనక్ ప్రసాద్ ఎంతో సుపరిచితుడని, కార్మికుల సంక్షేమం, శ్రేయస్సు, హక్కుల కోసం అహర్నిశలు పోరాడే వ్యక్తిగా ఆయన పేరుగాంచారని అన్నారు. 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కోల్‌బెల్టు ఓటర్ల ప్రభావిత ఎక్కువగా ఉంటుందని, ఈ ప్రాంతాల్లో కాంగ్రెస్ మరింత పట్టు బిగించాలంటే సింగరేణి కార్మిక నాయకుడిగా పేరుగాంచిన జనక్ ప్రసాద్‌కు సీటు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు అవగాహన

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*
మండలంలోని కృష్ణవేణి జూనియర్ కాలేజీలో విద్యార్థులకు పలు విషయాలపై సీ టీమ్, ఏహెచ్‌టీయూ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మానవ రవాణా, కిడ్నాప్‌లు, ఎవరైనా అపరిచితులు ఉంటే వారితో మాట్లాడవద్దని, సోషల్ మీడియాలో అపరిచితుల నుంచి ఏమైనా మెసేజ్‌లు వస్తే వాటికి రియాక్ట్ కావొద్దని చెప్పారు. అత్యవసరమైన 8712682131 నంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్‌కుమార్, సీటీమ్ ఎస్సై రమాదేవి, ఏహెచ్‌టీయూ ఎస్సై శ్రీనివాసరావు, హెచ్‌సీ నాగయ్య, పీసీ రాంబాబులు పాల్గొన్నారు.



## శ్రామిక జీవులకు కమ్యూనిస్టు పార్టీయే భరోసా: కూనంనేని

**- పాత కొత్తగూడెంలో**

**47 కుటుంబాలు చేరిక**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*
కష్టాన్ని నమ్ముకొని జీవించే శ్రామిక జీవులకు, పేద వర్గాలకు కమ్యూనిస్టు పార్టీయే భరోసా కల్పిస్తుందని, ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం శ్రమిస్తున్న కమ్యూనిస్టు పార్టీకి ప్రజలు అండగా నిలవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని పాత కొత్తగూడెంలో ఏరియాలో 47 పేద కుటుంబాలు మంగళవారం సీపీఐ పార్టీలో చేరాయి. వీరికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు, సెంటిమెంట్‌లు ఆసరా చేసుకొని రాష్ట్రంలో ఎన్నో పార్టీలు



పురుడుపోసుకొని అనతి కాలంలోనే కనుమరుగయ్యాయని అన్నారు. అధికారం ఉంటేనే కనిపించే పార్టీలతో ప్రజలకు ఎలాంటి శాశ్వత ప్రయోజనాలు చేకూరవన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వై.శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలారు ప్రసాద్, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

*జూలూరుపాడు, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*



జూలూరుపాడు నుంచి కొత్తగూడెం వైపునకు మంగళవారం ఉదయం 8 గంటలకు ఒక ఆటో వెళ్తుండగా ఆటోలు ఉన్న వ్యక్తులు పోలీసులు లోకల్ పెట్రోలింగ్ చేస్తున్న విషయాన్ని గమనించి తమ ఆటోను తిప్పుకొని పోతూ ఉండగా పోలీసులు వారిని వెంబడించి ఆ ఆటోను పట్టుకొని తనిఖీ చేశారు. అందులో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయబడుతున్న ఏడు క్వింటాళ్ల 95 కేజీల రేషన్ బియ్యం ఉందని వెంటనే ఎస్సై, ఇద్దరు పంచులను పిలిపించి పంచనామా చేశారు. చంద్రుగొండ మండలం అన్నారం తండాకు చెందిన కేలోత్ శ్రీను, పోకలగూడెం గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరా అని తెలిసింది. వారి వద్ద నుంచి బియ్యం అక్రమంగా రవాణా కోసం వాడిన ఆటోను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు జూలూరుపాడు ఎస్సై పురుషోత్తం తెలిపారు.

## కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం



*కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*
క్రమబద్ధీకరణ హామీని అమలు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ స్కీం వర్కర్లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సమ్మె బాటపడితే జీర్ణించుకోలేని రాష్ట్ర ప్రభుత్వం కవ్వింపు చర్యలకు పాల్పడుతూ తాత్కాలిక ఉద్యోగులను, స్కీం వర్కర్లను భయభ్రాంతులకు గురి చేయడం ప్రభుత్వానికి తగదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. క్రమబద్ధీకరణ హామీ కనీస వేతనాలు అమలు చేయాలని అంగన్‌వాడీ ఉద్యోగులు విద్యాశాఖలో విలీనం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె సందర్భంగా ధర్నా చౌక్ ఏర్పాటు చేసిన నిరసన శిబిరాలను ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, వై.శ్రీనివాస్‌రెడ్డి, యూసుఫ్, గోనె సురేష్, గోనె మణి, విజయవాణి, విజయ, ప్రమీల, జానకీ, రామలక్ష్మీ, రమా, సరోజ, మోహన్, చందులాల్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## రాచన్నగూడెంలో సింగరేణి అటవీ భూముల పరిశీలన

*ములకలపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండలంలోని ముత్యాలం పాడు సెక్షన్‌లో రాచన్నగూడెం బ్లాక్ 1, బ్లాక్ 2, బ్లాక్ 3ల్లోని సింగరేణికి ఇచ్చిన అటవీ భూములను ఫారెస్టు డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్టు మంజునాథ, రిటైర్డ్ సీసీఎఫ్ సురేంద్ర పాండే(అడ్వయిజర్ ఆఫ్ సింగరేణి)లు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. గతంలో సింగరేణికి అటవీ భూములు ఇచ్చే నిమిత్తం ఇక్కడ గుర్తించడంతో వాటిని పరిశీలన చేశారు. ఈ ప్రాంత సిబ్బందిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో తిరుమలరావు, జీఎం ఎస్టేట్ సురేష్, ఎస్టేట్ ఆఫీసర్ డీటీ నాయక్, డీఆర్‌వో రవి, బీట్ ఆఫీసర్లు రమేష్, శోభన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*ప్రభాతవార్త పినపాక 11*



మండల పరిధిలోని పొట్లపల్లి గ్రామానికి చెందిన పూనెం నర్సింహారావు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఎంపిపి గుమ్మడి గాంధీ, గడ్డంపల్లి సర్పంచ్ కలివేటి సునీల్ మృతుని కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. రేగా విష్ణు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సింహారావు దశదిన కర్మల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. పూనెం వెంకట నర్సయ్య, బడేబాబురావు, సొలం నాగేశ్వరరావు, పడిగ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఏఆర్ హెచ్‌సీ కుటుంబానికి చెక్కును అందజేసిన ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:** జిల్లా ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ టి.రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ రూ.60 వేలు చెక్కును అందజేశారు. ఈ నగదును కార్పస్ ఫండ్ నుంచి అందజేయడం జరిగిందని చెప్పారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మరణించిన పోలీసులు కుటుంబాలకు జిల్లా పోలీస్‌శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను వీలైనంత త్వరలో వారికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయం ఏవో జయరాజు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఏసోబు, శ్రీనివాస్, సభ్యులు సుధాకర్, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మధు పాల్గొన్నారు.




## మహ్మద్ ఆరీఫ్ నసీం ఖాన్‌ని కలిసిన ఎడవల్లి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:**



ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జి మహ్మద్ ఆరీఫ్ నసీం ఖాన్‌ని మర్యాద పూర్వకంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ కలిశారు. ఖమ్మంలోని హవేవీ హోటల్‌లో ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జి మహ్మద్ ఆరీఫ్‌ఖాన్‌ని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. కొత్తగూడెం నియోజకవర్గం సమీకరణాలు వివరించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, ఆంతోటి పాల్, కొండం వెంకన్నగౌడ్, ఎల్‌డీఎం బద్ది కిషోర్, చారి, సాంబయ్య తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**ములకలపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని మూక మామిడిలోని కొత్త కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మూకమామిడి కొత్తకాలనీకి చెందిన వీరమల్ల చలపతి ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరగడంతో ఇంట్లోని వస్తు, సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. చలపతి వడ్రంగి పనిచేస్తూ జీవనం సాగిస్తుండటంతో పాటు ఈ ప్రమాదం కారణంగా సర్వం కోల్పోవాల్సి వచ్చిందని, తనకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

## మానవత్వం చాటుకున్న రంగాకిరణ్

**కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:**



జిల్లా సీనియర్ జర్నలిస్టు కరాటే సదానందం అనారోగ్యం తో బాధపడుతున్న విషయం మండల పాత్రికేయుల ద్వారా తెలుసుకున్న బీజేపీ నాయకులు రంగా కిరణ్ ట్రస్టు అధినేత కేవీ రంగాకిరణ్ మానవతా దృక్పదంతో సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. రూ.5వేలు విలువైన నిత్యావసర సరుకులతో పాటుగా వైద్య ఖరునచల నిమిత్తం రూ.5 వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ మొగిలి, అఫ్జల్ పటాన్, తెలంగాణ సురేష్, నక్కా శ్యాంసన్, రాజు, కిరణ్, సురేష్, రాందాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు : కొత్వాల

**పాల్వంచ, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:** సొసైటీ ద్వారా ఇటీవల లక్ష రూపాయల్లోపు రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు ఇవ్వనున్నట్లు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సొసైటీ సంఘం కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. 244 మంది రైతులకు రూ.77 లక్షల రుణమాఫీ అయిందని, వీరిలో అర్హులైన రైతులకు తిరిగి రుణాలు పంపిణీ చేయనున్నామన్నారు. రైతుల తమ భూమికి సంబంధించిన పట్టాదారు పుస్తకం , 1బీ, ఆధార్ కార్డు, నోడ్యూస్ సర్టిఫికెట్లను ఈ నెల 25వ తేదీ లోపు కార్యాలయంలో సమర్పించాలన్నారు. వీరిలో అర్హులకు రుణాలు ఇవ్వనున్నామన్నారు. గతంలో 671 మంది రైతులకు రూ.1.63 కోట్ల రుణమాఫీ అయిందని



అన్నారు. రుహనాఫీ రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ దుర్గాభవాని, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, మైనేని వెంకటేశ్వరరావు, బర్ల వెంకటరమణ, సీఈవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సోలార్ రెండో దశ ప్లాంట్ల ప్రీబిడ్‌కు 10 కంపెనీలు హాజరు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ చేపడుతున్న రెండో దశ 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం కోసం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రీబిడ్‌కు దేశ వ్యాప్తంగా 10 కంపెనీలు హాజరయ్యారు. వీటిలో టాటాసోలార్ పవర్‌తో పాటు ఎన్రిచ్ ఎనర్జీ, నోవాస్ గ్రీన్ ఇంజనీరింగ్, ఎర్త్ ఇన్ ప్రాజెక్ట్ లాంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని సింగరేణి చేపట్టనున్న 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిరానమణ విధివిధానాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సింగరేణి సోలార్ సారధ్య బాధ్యతలు నిర్వహిసునతన్న డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణరావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్, జీఎం సోలార్ జానకీరాం ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు. సంస్థ వ్యాప్తంగా 8 ఏరియాల్లో చేపట్టనున్న సోలార్ ప్లాంట్ల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జీఎం లు సుబ్బారావు, సుబ్బారావు, ఫ్రీజ్‌రాల్డ్, చీఫ్ ఆఫ్ పవర్ ఎన్‌వీకేవీ రాజులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ రోస్టర్ రిజిస్టర్ తనిఖీ

**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:** కొత్తగూడెం సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ జీఎం ఎడ్యుకేషన్ ఛాంబర్‌లో మంగళవారం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం చీఫ్ లైజన్ ఆఫీసర్లు, 9 మందితో కూడిన రోస్టర్ రిజిస్టర్ బృందం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఎస్సీ ఉద్యోగులకు సంబంధించిన రూలాఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. జీఎం ఎడ్యుకేషన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... 9 మంది సభ్యుల బృందం రోస్టర్ తనిఖీపై సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ చీఫ్ లైజన్ ఆఫీసర్, మణుగూరు జీఎం దుర్గం రాంచందర్, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ



సంఘం ప్రెసిడెంట్ రాజేశ్వర్, జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, జీఎం ఎడ్యుకేషన్ ఎన్.వెంకటేశ్వరరావు, ఏజీఎం బెనెడిక్ట్ నికోలస్, తిరుపతి, కలవల చంద్రశేఖర్, మాలకొండయ్య, ఎస్సీ లైజన్ ఆఫీసర్లు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, రమేష్‌కుమార్, కృష్ణ, విజేందర్‌లు పాల్గొన్నారు.

## పాలకవర్గం రైతు రుణాలను రీ షెడ్యూల్ చేయకపోతే సొసైటీని ముట్టడిస్తాం

### - రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసాని ఐలయ్య

**జూలూరుపాడు, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:**



పాలకవర్గం రైతు రుణాలను రీ షెడ్యూల్ చేయకపోతే సొసైటీని ముట్టడిస్తామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసాని ఐలయ్య అన్నారు. జూలూరుపాడు సొసైటీ పరిధిలో నాలుగు వేల మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, అటువంటి వారికి ప్రతీ సంవత్సరం రుణాలను రెన్యువల్ చేస్తున్న సొసైటీ ఈ సంవత్సరం రెన్యువల్ చేయకపోవడం వల్ల వడ్డీ 14 శాతం ఆధారంగా రైతులకు భారం పడే అవకాశం ఉందని తక్షణం పాలకవర్గం రుణాలను రీ షెడ్యూల్ చేయాలన్నారు. మండలంలోని నర్సాపురం గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... ఒకవైపు ప్రభుత్వాలు రైతు రుణాలు మాఫీ చేస్తా ఉంటే స్థానిక పాలకవర్గం రైతులకు అదనపు భారాలు మోపే విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇది సరైనటువంటి పద్ధతి కాదని ఆయన అన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు రుణాలు రీ షెడ్యూల్ చేయకపోతే ఏడు శాతం ఉన్న వడ్డీ రేటు 14 శాతం పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు సత్యనారాయణ, గోవిందు, వల్లమల చంద్రారావు, లకావత్ శ్రీను, బానోత్ ఈశ్వర్, సాంబశివరావు, కనికి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

### -సమ్మె విచ్ఛినాన్ని అడ్డుకున్న సీపీఎం

**ములకలపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :**



రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి మండల పరిధిలోని మాధారం అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలగొడుతుండగా సీపీఎం నాయకులు అడ్డుకున్నారు. సమ్మె చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అడ్డుకున్న వారిలో సీపీఎం నాయకులు వూకంటి రవికుమార్, వినోద్, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## విద్యుత్ అదాలత్‌లో సమస్యలకు పరిష్కారం

**ములకలపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** టీఎస్ ఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో ములకలపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విద్యుత్ అదాలత్‌లో ములకలపల్లి, పాల్వంచ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు 21 ఫిర్యాదులు అందించారని, అందులో 9 ఫిర్యాదులు అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ ఫోరం చైర్మన్ వేణుగోపాలచారి తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను ఫోరం సభ్యులతో పరిశీలించి వాటిని పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో మెంబర్(ఫైనాన్స్) చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ నరేందర్, ఎస్ఈ రమేష్, డీఈ నందయ్య, ఎస్ఏవో మురళి, ఏడీఈ లక్ష్మణ్, పాల్వంచ, ములకలపల్లి మండలాల ఏఈలు, ఏఏవో శ్రీలక్ష్మి, విద్యుత్ సిబ్బందితో పాటు రెండు మండలాల విద్యుత్ వినియోగదారులు, రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**-భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**



**అశ్వాపురం,సెప్టెంబర్12,ప్రభాతవార్త**

మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు.మంగళవారం ఆమె మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య మహిళ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సంపూర్ణ ఆరోగ్యంకోసం కేసీఆర్ ఆదేశాలమేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించారని, కేంద్రంలో మహిళలకు ఎనిమిదిరకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని,కొంతమంది మహిళలు ఆరోగ్యసమస్యలు వున్నప్పటికీ కుటుంబ సభ్యులకు చెప్పుకోవడం ఇష్టంలేక,కొందరికి వ్యాధి లక్షణాలపై అవగాహన లేక మరికొందరికి వ్యయప్రయాసాల ఒర్చే పరిస్థితిలేక ఇబ్బందులు పడే మహిళలు ఆరోగ్య మహిళ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం అంబేద్కర్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు,బాలింతలకు గుడ్లు పంపిణీ చేశారు.మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను శుభ్రపరచి తనకు ఫోటోలు పంపాలని ఆదేశించారు. అనంతరం సీతారామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత,జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,సర్పంచ్ బానోత్ శారద,తహశీల్దార్ ఎం రమాదేవి, మండల వైద్యాధికారిణి సంకీర్తన, వైద్యసిబ్బంది మహిళలు పాల్గొన్నారు.



# మోకాళ్ల నొప్పులతో ఇబ్బందిపడే వారికి చక్కనైన పరిష్కారం రోబోటిక్ సర్జరీ

**- విలేఖరుల సమావేశంలో యశోద ఆస్పత్రి వైద్యులు సునీల్ దాచేపల్లి**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:**

మోకాలు మార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు చాలా కామన్‌గా అవుతున్నాయని హైదరాబాద్‌లోని సోమాజిగూడలో ఉన్న యశోద ఆస్పత్రి వైద్యులు సునీల్ దాచేపల్లి అన్నారు. స్థానిక సూర్యాప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇప్పుడు మన తెలంగాణలో మోకాళ్ల మార్పిడి చికిత్స విషయంలో అందరికీ ఉండే డౌట్ ఎన్ని సంవత్సరాల పాటు ఉపయోగంలో ఉంటుందని, మళ్లీ తొందరగా లూస్ అయిపోతుందంట కదా... రెండవది నొప్పి ఎక్కువగా ఉంటదట కదా... తర్వాత ఫిజియోథెరపీ చేస్తే బాగా నొప్పులు ఉంటాయట కదా... బెడ్ రెస్ట్ తీసుకోవాలట కదా... నెలల తరబడి ఫిజియోథెరపీ చేసుకున్న తర్వాత ఫెయిల్ అయ్యే ఛాన్సులు కూడా ఉంటాయి అంట కదా... ఇలా ఎన్నో అపోహలు ఉన్నాయి... ఎన్నో భయాలు కూడా ఉన్నాయి... ఇప్పుడు నిజంగా చెప్పాలంటే మోకాళ్ల మార్పిడి అనేది చాలా విజయవంతమైన ఆపరేషన్‌గా ఇప్పుడు అత్యంత సులభంగా అందరికీ ఆమోద్యయోగ్యతను పొందింది. ఆపరేషన్ చేసుకున్న తర్వాత చాలా మందికి నొప్పిలో రిలీఫ్ వచ్చి ఆల్మోస్ట్ నియర్ నార్మల్ లైఫ్ లా మారలా వెనక్కి వెళ్లిపోయి తమ పనులను తఆము చేసుకుంటున్నారు. ఇప్పుడు ప్రపంచంలోనే ప్రతీ సంవత్సరం లక్షల్లో మోకాళ్ల ఆపరేషన్లు అవుతున్నాయి. ఇది చాలా విజయవంతమైన ఆపరేషన్ కాబట్టి అందరూ చేసుకుంటే కొంచెం నొప్పి రిలీఫ్ వచ్చి, అవసరమైన మందులు వాడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటారు. ఇప్పుడు ఈ మోకాళ్ల మార్పిడి చేసుకోవడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. నొప్పి తగ్గిపోయి అనవసరంగా నొప్పి మందులు వాడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటారు. ఇప్పుడు ఈ మోకాళ్ళ మార్పిడి చేసుకోవడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. నొప్పి తగ్గిపోయి అనవసరంగా నొప్పి మందులు వాడకుండా కిడ్నీలు పాడవకుండా చూసుకోవచ్చు. జీవించి ఉన్నంతకాలం వాళ్ల కాళ్ల మీద వాళ్లే నిలబడి బాత్‌రూంలకు వెళ్లి రావొచ్చు. అంతేకానీ ఇంకా తర్వాత చేసుకోకపోతే ఒక దశలో మంచానికే పరిమితం అయి దాని తర్వాత మీరు ఆపరేషన్ చేసుకుందామని వచ్చిన కానీ, మెడికల్ ఫిట్‌నెస్, ఫిజికల్ ఫిట్‌నెస్ లేకపోతే ఆపరేషన్ చేయడం కుదరదు. అందుకనే ఒక జీవితకాలం మంచి మీదనే ఉండి తినడం, మూత్ర విసర్జన అన్నీ అక్కడే ఉన్నట్లు ఉంటుంది. దాని బదులు ఈ మోకాళ్ల మార్పిడి ఆపరేషన్ చేసుకుంటే సుమారుగా 20 నుంచి 25 సంవత్సరాలు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుంది. ఇప్పుడు ఈ మోకాళ్ల మార్పిడి విషయంలో తాజాగా వచ్చిన పరిణామాల్లో రోబోటిక్ సర్జరీ. ప్రస్తుతం చేసే మోకాలు మార్పిడి కంటే అత్యాధునిక పద్ధతి ఇది. నేను హైదరాబాద్ నుంచి ప్రతీ నెలా రెండో మంగళవారం, నాలుగో మంగళవారం కొత్తగూడెం వస్తుంటానని, రోబోటిక్ ఆపరేషన్ తర్వాత హైదరాబాద్ వచ్చే అవసరం లేకుండా ఇక్కడనుంచే ఫిజియోథెరపీ సెంటర్లను ఉపయోగించుకొని మీరు మీ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని పొందే వీలుంటుందని చెప్పారు.



# ఈ నెల15న పెన్షన్ ఆదాలత్

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్12:**

ఈ నెల 15న సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీ హాల్ నందు పెన్షన్ ఆదాలత్ నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ ఆకాశాన్ని సింగరేణి మాజీ ఉద్యోగులు, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 15న ఉదయం11 గంటలకు పెన్షన్ ఆదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ఎమైన సమస్యలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత ధృవపత్రాలతో వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రులు జరుపుకోవాలి

**-వినాయక ఉత్సవాలలో డిజే, పటాసులు నిషేదం**

**- మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు,సిఐ,బాలజీ వరప్రసాద్**



**మణుగూరు రూరల్,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**

ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు,సిఐ,బాలజీ వరప్రసాద్‌లు అన్నారు. సెప్టెంబర్ 18నుంచి ప్రారంభం కానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కమిటీలతో మణుగూరు డీఎస్పీ,సిఐలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో వినాయక నిమజ్జనాని పురస్కరించుకొని డిజేలు, బాణా సంచాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించ వద్దని ఈ రెండు అంశాల పట్ల పోలీస్‌శాఖ నిషేదం విధించడమే కాక కఠినంగా కూడ వ్యవహరించనున్నదని కమిటీలను హెచ్చరించారు. అదేవిధంగా గణనాథుని నిమర్జనం, మీలాద్‌ఉన్ నబి పండుగల ర్యాలీల నేపథ్యంలో మత సామరస్యంతో పండుగలు జరుపుకోవాలన్నారు. వర్షాలను తట్టుకునేలా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ నిర్వహకులు మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద ప్రమాద నివారణ చర్యలో భాగంగా విద్యుత్ దీపాల ఏర్పాటులో నాణ్యమైన పరికరాలను ఉపయోగించి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వినాయక మండపాల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవన్నారు. నిమజ్జనం రోజు ఊరేగింపు సమయంలో రెచ్చగొట్టె ఉపన్యాసాలు, నినాదాలు చేసి వివాదాలకు తావుఇవ్వరాదన్నారు. నిమర్జనం రోజున పోలీసులు సూచించిన ప్రదేశాలలో మాత్రమే నిమర్జన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో గజఈతగాళ్లను,నిమర్జనానికి అన్ని ఏర్పటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఉత్సవాల పేరుతో లక్కీడ్రాలు, జూదం ,నిర్వహించడం, డబ్బువసూలకు పాల్పడటం నేరమన్నారు. అనుమతి లేకుండా రాత్రి 10 గంటల తరువాత ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు మణుగూరు ఎస్సైలు శ్రీనివాస్, రాజేష్‌కుమార్ మణుగూరు ఉత్సవ కమిటీల నిర్వహకులు బిక్షపతి,లింగంపల్లి రమేష్,సాగర్, వాహేద్, నూరుద్దీన్, ముస్తాఫా, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలు ప్రాంగణంలో టీబీ/హెచ్‌ఐవీ వ్యాధులపై క్యాంపు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**




టీబీ ముక్త్ భారత్ క్యాంపెయిన్‌లో భాగంగా మంగళవారం భద్రాచలం లోని ప్రత్యేక సబ్ జైలు ప్రాంగణంలో ఉపేంద్ర సబ్ జైలర్ అధ్యక్షతన ఆక్టివ్ టీబీ కేస్ ఫైండింగ్ ప్రోగ్రాం, హెచ్‌ఐవీ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు .ఈ కార్యక్రమంలో స్టేట్ సాతి ఎన్‌జీవో కో.ఆర్డినేటర్ డా.దేవేందర్, హెచ్‌ఐవీ సెక్స్‌వల్ డిసిజెస్ గురించి వివరించారు. సోమయ్య డీపీపీఎం, ఎసీఎస్‌ఎం కో.ఆర్డినేటర్ క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుండి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రాత్రిళ్ళు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడడం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హస్పిటల్‌కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్స్‌రే పరీక్ష ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని, క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడుతున్న అంతకాలం నెల నెల రూ.500 పోషన భత్యం, నిమిత్తం, నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. క్షయ వ్యాధి అనుమానితుల వద్ద నుండి తెమడ శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సెక్యూర్ ఎన్జీవో సిబ్బంది, ఎన్‌టీఈపీ కీ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జూలూరుపాడు, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మంగళవారం వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ప్రారంభించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యంపై దృష్టి సారించిందని, కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతీ మంగళవారం మహిళలకు పలు ఆరోగ్య సేవలు అందించడం అన్ని రకాల వ్యాధి నిర్ధారణ



పరీక్షలు చేయడంతో పాటు నిరంతర వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, ఎంపీపీ లావుడ్యా సోనీ, వైస్ ఎంపీపీ గాదె నిర్మల, జెడ్పీటీసీ కళావతి, సర్పంచ్ విజయ, పొన్నెకంటి సతీష్‌కుమార్, వేలునపల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, రామిశెట్టి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త

**-మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తూ జీవోజారీ**

**-ఉద్యోగ విరమణ చేసే అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక ఆర్థిక సాయం**

**-అంగన్వాడీలకు తెలంగాణలోనే అత్యధిక వేతనాలు**

**-ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మంత్రిపువ్వాడ ప్రత్యేక కృతజ్ఞతలు**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు 65 ఏళ్లకు ఉద్యోగ విరమణ అవకాశం కల్పిస్తూ, ప్రత్యేక ఆర్థిక సాయం కింద అంగన్వాడీ టీచర్‌లకు రూ.లక్ష, మినీ అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ హెల్పర్‌లకు రూ.50వేలు అందజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. అంగన్వాడీ టీచర్లుకు, హెల్పర్‌లకు 50 ఏండ్ల వరకు రూ.2లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం, 50 ఏండ్లు దాటిన వారికి రూ.2లక్షల ఎక్స్ గ్రేషియా కల్పించారు. దురదృష్టవశాత్తు సర్వీసలో ఉన్న అంగన్వాడీ టీచర్లు మరణిస్తే తక్షణ సాయం కింద రూ.20వేలు, హెల్పర్‌లకు రూ.10వేలు సాయం అందిస్తూ ప్రభుత్వం జీవోలు జరిచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీలకు పెద్ద పీట వేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు సర్వీస్‌లో ఉన్న అంగన్వాడీ టీచర్లు మరణిస్తే తక్షణ సాయం కింద రూ.20వేలు, హెల్పర్లకు రూ.10వేలు సాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. దేశంలోనే అంగన్వాడీలు చేస్తున్న సేవలకు గుర్తింపు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. కోవిడ్ సమయంలో అంగన్వాడీల సేవలను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులు అందజేసేయని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లకు అత్యధిక వేతనాలు ఇస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ మాత్రమే అని మంత్రి పువ్వాడ స్పష్టం చేశారు. ఇప్పటికే మన తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లకు రూ.13.650, మినీ అంగన్వాడీ టీచర్లకు రూ.7,800, హెల్పర్లకు రూ.7,800 చొప్పున వేతనాలు ఇస్తున్నామన్నారు. మహిళలు, శిశువుల ఆరోగ్యం కోసం తల్లి తర్వాత తల్లిలాగా సేవలందిస్తున్న అంగన్వాడీలను అంతే గౌరవంగా చూస్తూ మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి అన్ని విధాల ప్రాధాన్యత ఇస్తున్నారన్నారని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మహిళల సాధికారత, సమగ్ర సేవల, రక్షణ, పోషణ, ఆరోగ్యం కోసం దేశంలోనే అత్యుత్తమంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య లక్ష్మీ పథకం అమలు చేస్తూ మహిళా గర్భం దాల్చినప్పట నుంచి ప్రసవించిన తరావ్త కూడా వారి సంక్షేమం కోసం తల్లిదండ్రి వలె ఈ ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి అంగన్వాడీల టీచర్లు హెల్పర్ల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.




## బీడీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మేయర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 53, 54, 55 డివిజన్ల ప్రధాన రహదారి జిపి రెడ్డి స్వీట్స్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు రూ.1కోటి వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్ రావు, మోతారపు సుధాకర్, పైడిపల్లి సత్యనారాయణ, ఈఈ కృష్ణాలాల్, డీఈ రంగారావు, ఏఈ కుమార్ పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్‌కు ఘనస్వాగతం పలికిన నగర కాంగ్రెస్ కమిటీ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించిన విజయభేరి సందర్భంగా సన్నాహక సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ విచ్చేసిన మహారాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నసీం ఖాన్‌కు ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ ఘనస్వాగతం పలికారు. ఈనెల 17వ తారీఖున మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేపట్టిన రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న విజయభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## గణేష్ మండప విద్యుత్తు వినియోగ చార్జీలను, పోలీస్ పర్మిషన్ రుసుమును పువ్వాడ ఫౌండేషన్ చెల్లిస్తుంది

**-సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండపాల విద్యుత్ వినియోగ చార్జీలను, మైక్ పర్మిషన్ రుసుమును పువ్వాడ ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చెల్లిస్తారని సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం జరిగిన శ్రీ గణేష్ మండప నిర్వాహకుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో శ్రీ గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాఉకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ హరికృష్ణ, ఉత్సవ సమితి అధ్యక్షుడు వినోదలహోటి, సిఐలు స్వామి, కుమారస్వామి, సత్యనారాయణ, గౌరవ సలహాదారులు వెంపటి లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గెంటేల విద్యాసాగర్, కార్యదర్శి కీసరి జైపాల్ రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, నాయకులు పాలడుగు పాపారావు, అల్లిక అంజయ్య, మూలగుండ్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత హస్తకళలను ఆదరించండి: నగర మేయర్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 51వ డివిజన్ దోరేపల్లి ఫంక్షన్ హాల్ నందు శ్రీ కళాభారతి చేనేత హస్తకళా మేళా అఖిల భారత హస్తకళా చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. చేనేత కళాకారుల కళా నైపుణ్యతకు సృజనాత్మకతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదరించి, కనుమరుగైన హస్తకళలను ప్రోత్సహిస్తూ వారి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకున్న సీఎం కేసీఆర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం నగర ప్రజలు చేనేత హస్తకళలను ఆదరించి ప్రదర్శనను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నెల 12 నుండి 24వ తేదీ వరకు ఈ ప్రదర్శనలు ఉంటాయని ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్ పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలి

**-సిపిఐ(ఎంఎల్) ప్రజాపంధా**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
అర్హులైన వారందరికీ గృహలక్ష్మీ పథకాన్ని వర్తింప చేయాలని కోరుతూ సిపిఐ(ఎంఎల్) ప్రజాపంధా ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్ మాట్లాడుతూ.. గృహ లక్ష్మి పథకంలో పేదలకు ఇండ్లు మంజూరు చేసి, కేంద్ర ప్రభుత్వం 5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే ప్రభుత్వం



ఇస్తున్న రూ.3లక్షలు ఏ మాత్రం సరిపోవని ఆయన అన్నారు. పట్టణంలో ఇండ్లు లేని వాళ్లు కిరాయి ఇండ్లల్లో ఎన్నో సంవత్సరాల నుండి ఉంటున్నారని, కష్టించి సంపాదించచినా సొమ్ము ఇంటి అద్దెలకు పెడితే, కుటుంబం గడవడానికి సరిపోక అప్పుల పాలవుతున్నారని, పిల్లల చదువుల, ఆరోగ్యలకు మిగలకకపోవడంతో నానావస్తలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ లక్ష్మి, నాయకులు ఎన్.అజాద్, కంకణాల శ్రీను, ఎం.రవీందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ డిప్యూటేషన్‌లను రద్దు చేయాలని వినతి

**-ఐటిడిఏ పీవోకు సమర్పించిన గోండ్వానా సంక్షేమ పరిషత్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఐటిడిఏ భద్రాచలం పరిధిలో నడుస్తున్న గిరిజన ఉపాధ్యాయ విద్యా కళాశాలలో అక్రమంగా డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులను వారి సొంత ఆశ్రమ పాఠశాలలకు తరలించాలని, దీని వల్ల రొంపెడు, కమలాపురం, ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు బోధించడానికి సీనియర్ ఉపాధ్యాయులు అందుబాటులో లేకపోవడం వలన విద్యార్థుల విద్యా సామర్థ్యాలు దెబ్బతిని వాటి ప్రభావం 10వ తరగతి ఫలితాలపై పడుతుందని, కావున వెంటనే గిరిజన విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అక్రమ డిప్యూటేషన్‌లో పనిచేస్తున్న ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులను తక్షణమే గిరిజన బీఈడీ కళాశాల నుండి పంపించాలని ఐటిడిఏ పీవోను కోరారు. సానుకూలంగా స్పందించిన ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ సీసీ ద్వారా గిరిజన ఉపాధ్యాయ విద్యా కళాశాలలో పనిచేస్తున్న ఆశ్రహ ఉపాధ్యాయుల వివరాలను కళాశాల ప్రిన్సిపల్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఐటిడిఏ భద్రాచలం పరిధిలో డిప్యూటేషన్ విధానంలో పనిచేస్తున్న ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులను వెంటనే వారి సొంత స్థానాలకు పంపించి ఖాళీగా ఉన్న పోస్టులను, గిరిజన నిరుద్యోగులతో భర్తీ చేసే ప్రక్రియను చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్, కాలం సురేష్, ఉన్నారు.




# ఈ నెల 21న ఒకే ధపాలో ఏరియర్స్ చెల్లింపు

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్12:*

ఈనెల 21న ఒకే ధపాలో సింగరేణి ఉద్యోగులకు ఏరియర్స్ చెల్లింపుకు సర్క్యులర్ వచ్చిందని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఒకే ధపా ఏరియర్స్ చెల్లింపు సర్క్యులర్ విడుదలకు టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఆయన తెలిపారు. ప్రత్యేకంగా టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బి. వెంకట్రావు, మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, సీఎండీ శ్రీధర్, డైరెక్టర్ బలరాంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.




## వ్యాధుల కట్టడికి వైద్య శిబిరాలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలంలో విషజ్వరాలు విజృంభిస్తున్నందున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారి డా.శిరీష ఆదేశాల మేరకు వైద్యఆరోగ్య శాఖ ఆద్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారు.కరకగూడెం మండలంలో సోమవారం సర్వేలు నిర్వహించి అవసరమున్న చోట మంగళవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేస్తున్నట్లు ఇంచార్జి వైద్యధికారి డా. దుర్గం నరేష్ తెలిపారు.

## అంగన్‌వాడీ టీచర్ల సమ్మెకు కాంగ్రెస్ టీజేఎస్ సంఘీభావం

*అశ్వాపురం,సెప్టెంబర్12,ప్రభాతవార్త.*



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం అంగన్‌వాడీ టీచర్లుచేస్తున్న సమ్మె మంగళవారం రెండోరోజుకు చేరింది.అంగన్‌వాడీ టీచర్ల సమ్మెకు కాంగ్రెస్,టీజేఎస్ పార్టీలు సంఘీబావం ప్రకటించాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,నెలకు 26వేల రూపాయలు వేతనం చెల్లించాలని,ఈఎస్ఐ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ,రామచంద్రాపురం సర్పంచ్ కాకా అశోక్,కొండాబత్తుల ఉపేందర్,బచ్చు వెంకటరమణ, కంట్లమయ్య, చెంచల రాము,మిట్టకంటి మహేష్‌రెడ్డి,ఎస్కే మోసిన్, జాన్, ఊకె ముద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామానికి దారి చూపాలని కలెక్టర్‌కు వినతి

*అశ్వాపురం,సెప్టెంబర్12,ప్రభాతవార్త.*

అశ్వాపురం ఎస్సీకాలనీలోని వైకుంఠధామానికి దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలకు ఎస్సీకాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. రెవెన్యూశాఖ నక్షాలో దారి వున్నప్పటికి అది ఆక్రమణకు గురైందని, ఎన్నిసార్లు రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని కలెక్టర్‌కు విన్నవించారు.వినతిపత్రం అందజేసినవారిలో ఎస్సీకాలనీ వాసులు గద్దల రామకృష్ణ,ఇసంపల్లి కృష్ణ,రామకృష్ణ, జూపెల్లి కిరణ్, డేవిడ్, కన్నెబోయిన వెంకటేశ్వర్లు,రాజశేఖర్,రావులపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఎమ్మెల్యే టికెట్‌కు జంపన దరఖాస్తు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్12:*



మణుగూరుకు చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల బీజేపీ ఎమ్మెల్యే టికెట్‌కు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నట్లు మంగళవారం తెలిపారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్12:*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు మండలంలోని కొత్తమల్లెపల్లి, అయోధ్యానగర్, ఎస్టీ కాలనీ, ఆదర్శనగర్, బాంబే కాలనీ, జయశంకర్‌సార్ నగర్ తదితర గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డాక్టర్ అనూష, రాంప్రసాద్, ఉమేష్, రాధ పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న సిఎం

**ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రారంభంలో విప్ రేగా**

*ప్రభాతవార్త పినపాక 12*



రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని పినపాక ఎమ్మెల్యే, విప్ రేగా కాంతరావు అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్యశాల పనులను ఆయన పరిశీలించారు. రోజువారీ ఓపి వివరాలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ రాష్ట్ర ప్రజల ఆర్యోగానికి పెద్ద పీట వేస్తూ జిల్లాకో మెడికల్ కాలేజీని మంజూరు చేయడమే కాకుండా అన్ని ప్రభుత్వ వైద్యశాలలో పూర్తిస్థాయి వైద్య పరికరాలు, మందులతో పాటు పూర్తిస్థాయి వైద్యులను నియమించి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి మంగళవారం మహిళలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని 18 ఏండ్లు నిండిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేసిఆర్ ఆడపిల్ల పుట్టిన దగ్గరి నుంచి వివాహమై పాపకు జన్మనిచ్చే వరకు ఎన్నో మహిళా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు ఎంపిటిసి చింతపటి సత్యం, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రవిశేఖర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, ప్రజా ప్రతినిధులు కాయం శేఖర్, కలివేటి సునీల్ పొనుగోలి కామేశ్వరరావు, కొండేరు రాము, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి నర్సింహారావు, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్యాలయంలో వినియోగదారుల సదస్సు

**సద్వినియోగం చేసుకోండి : ఎఇ కావ్య**

*ప్రభాతవార్త పినపాక 11*

మండల పరిధిలోని ఇ.బయ్యారంలో గల 33/11 కెవి విద్యుత్ కార్యాలయం ఆవరణలో బుధవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరిచినట్టు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కావ్య తెలిపారు. వినియోగదారుల లోకల్ కోర్టుకు టిఎస్ ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాలచారి హాజరవుతరాని తెలిపారు. ఈ సదస్సులో విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సంబందించి విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్సుఫార్మర్లు మార్చడం, ఓల్టేజీ హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు,అదనపు లోడ్ క్రమబద్దీకరణ, సర్వీస్ పేరు మార్పు, పెద్దమొత్తంలో బిల్లులు, కేటగిరిల మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సబంధించి విద్యుత్ వినియోగదారులు తమ సమసనయలను రాతపూర్వకంగా ఫిర్యాదుల రూపంలో అందించ వచ్చునని తెలిపారు. బుధవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు స్వీకరించబడతాయని విద్యుత్ వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఈ కావ్య కోరారు. ఈ సదస్సులో సబ్ ఇంజనీర్ వీరారెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్‌మెన్లు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొనున్నట్టు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండలంలో బాధితుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ప్రాణప్రాయ స్థితిలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చికిత్సకు తగిన సహాయం బాధితులకు అందిస్తుందని అన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం పూర్తి భరోసా కాల్పిస్తుందని అన్నారు. అర్హమలైన ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాళ్లగోమ్మూరుకి చెందిన ఎం.లక్ష్మిరెడ్డికి రూ.31,500, షేక్ ఉస్మాన్‌కి రూ.60వేలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రకమంలో బూర్గంపహాడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మి చైతన్య రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బెల్లంకొండ రామారావు, బిట్ర సాయిబాబు, రెడ్డి పోగు రవి, పంగి సురేష్, ఈశ్వర్, గ్రామపెద్దలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్

## - అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెట్టెకుంటలో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజల్లో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణ, గ్రామాలలో, కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం తెలుస్తుందని, నేర రహిత గ్రామాలుగా చేయడమే ఉద్దేశ్యమన్నారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలాలచే విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి పేపర్లు లేని, సరైన నెంబర్ ప్లేట్లు లేని 34 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు సీజ్ చేయడం జరిగిందని, సంబంధించిన వాహనదారులకు సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లాలని అన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్‌సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే పోలీసులకు లేదా 100 డయల్‌కు కాల్ చేసి సమాచారం అందిస్తే వెంటనే చర్యలు చేపడతామన్నారు. గ్రామాల్లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలు అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందన్నారు. భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. అలాగే మొబైల్ ఫోన్ పోయినా, చోరీకి గురైనా సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే ఫోన్ త్వరితగతిన రికవరీ చేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలైన గంజాయి, గుడుంబా రవాణా విక్రయాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# రంగస్థల కళాకారులకు సత్కారం

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు నుంచి విచ్చేసిన రంగస్థల కళాకారులకు జిల్లా సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. వేములవాడ నృత్యకళానికేతన్ సేవా సంస్థ ప్రధాన కార్యాలయంలో కళాకారుల సమావేశం నిర్వహించగారు. ఈ సందర్భంగా శ్రీసుమధుర నాట్యమండలి కొవ్వూరు నెల్లూరు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రంగస్థల నటులు షేక్ కుద్దూస్ భాష, కళాపోషకులు పోతినేని వెంకటేశ్వర్లు, రంగస్థల నటులు ఆస్ట్రాలజిస్ట్ వై.వెంకటరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు. తొలుత శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకొని సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించిన అనంతరం కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి మాట్లాడుతూ నవంబర్ నెలలో రెండు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రంగస్థలం కళాకారుల సమావేశం నిర్వహిస్తామన్నారు. అందులో కళారంగంలో 50 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా షేక్ కుద్దూస్ గారిని సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రెండు రాష్ట్రాల రంగస్థల కళాకారుల సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య నుండి పది మంది కళాకారులను ఆహ్వానించేందుకువ ఇచ్చేసిన రంగస్థల కళాకారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, సంస్థ గౌరవ సలహాదారులు బుజ్జ కనకయ్య, జిల్లా అధ్యక్షులు సావనపెల్లి శ్రీనివాస్, సేవా సంస్థ అధ్యక్షులు మాన్వాడ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, సంస్థల సమాఖ్య సభ్యులు వనం రాజయ్య, దొంగరి, లక్ష్మిరాజం, నాదమునుల రామారావు, గరిగంటి చంద్రయ్య, మిద్దె వినీత్, మామిళ్ల సత్తయ్య, అన్నారపు హరీష్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# విజయభేరి సభను విజయవంతం చేయండి

**గార్ల, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** ఈనెల17న హైదరాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన సోనియాగాంధి విజయభేరి సభకు మండల పరిధి నుండి వేలాదిగా తరలి సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. మంగళవారం స్థానిక వర్తకసంఘ భవన్‌లో ఏర్పాటు చేసిన విజయభేరి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతు మండలం నుండి 1500మందిని తరలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందుకు గ్రామాలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియమ్మానేని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదరించి అధికారం పట్టగట్టేందుకు కాంగ్రెస్ అమలు చేసే హామీల గ్యారంటీ కార్డులను గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి అందించాలన్నారు. ఈనెల15న మరళ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల18న ఏఐసిసి కమిటి నుండి అబ్జర్వర్ రానున్నాడని, పార్టి గెలుపుకు ప్రతిఒక్కరం సమన్వయంతో పనిచేస్తు పార్టిని అధికారంలోకి తెచ్చేందుకు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, ఏఎంసి మాజీ అద్యక్షులు భూక్య నాగేశ్వరావు, మండారాముగౌడ్, చిలకబాబు, జవ్వాజి శ్రీనివాస్, గుగులోత్ శ్రీనివాస్, బానోత్ హతీరాం, బి.రవి, కోటేష్, శ్రీనివాస్, వశ్యా, తదితరులున్నారు.




## సమగ్ర మహిళా ఆరోగ్య కేంద్రం ప్రారంభం



**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్ ప్రబాతవార్త12:** ఇల్లందు ప్రభుత్వ దైద్యశాలలో సమగ్ర మహిళా ఆరోగ్య కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వార స్క్రీనింగ్,వైద్య పరీక్షలు,వ్యాధి నిర్మాణ,చికిత్స ,మందుల పంపిణితోపాటు నిరంతర పర్యవేక్షణచేయబడుతుం దన్నారు.ఈ కేంద్రం ద్వార 8 రకాల పరీక్షలు చేయబడుతుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇదిఇలా ఉండగమూడోవార్డులో నిర్మించిన బస్తీ దవఖానను ప్రారంభించారు.ఈ కార్యాక్రమంలో డాక్టర్లు, సిబ్బంది,బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరులు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మైనార్టీ సెల్ కమిటీ ఎన్నిక

**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త12:** బిఆర్ఎస్ అనుబంధ ముస్లీం మైనార్టీ సెల్ కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మైనార్టీ సెల్ కమిటీని ఎన్నుకోగా పట్టణ మైనార్టీ కన్వీనర్‌గా ఎస్‌కే అబ్దుల్ నబీ,పాషా, సర్దార్,నయిమ్, చాంద్‌పాషా,రబ్బులను ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు తెలిపారు.ఆ కమీటీ అధ్వర్యంలో ప్రతి వార్డులో తిరిగి వార్డు కమిటీలను ఎంపిక చేస్తారన్నారు.ఇదిఇలా ఉండగ తమను ఈకమిటీలో ఎన్నుకోని ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ అధిష్టానానికి,ఎమ్మెల్యే హరిప్రియలకు ధన్యవాదాలు తెలిపారు.

## రెండో దశ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు టెండర్లు అహ్వానం



**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త12:** సింగరేణిలో రెండో దళ సోలార్‌ప్లాంట్ ఏర్పాటుకోసం యజమాన్యం టెండర్లను అహ్వానించగా దాదాపు 10 సంస్థలు టెండర్లు వేసేందుకు వచ్చినట్లుయజమాన్యం మంగళవారం తెలిపారు.232 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు విది విధానాల,సందేహలను నివృత్తీ చేసేందుకు సంస్థడైరెక్టర్లు టెండర్ దాఖల్ చేసేందుకు వచ్చిన వివిద సంస్థల యజమానులతో చర్చించారు.ప్లాంట్ నిర్మాణ ప్రాంతానికి రహదాంరి సౌకర్యం ఇతర మౌలికసదుపాయాలను వంటి అంశాలపై చర్చించారు. ఇప్పటికే సంస్థ అధ్వర్యంలో 300 మెగావాట్ల విద్యుత్ సోలార్ ప్లాంట్‌ను నిర్మించినట్లులు,ఇప్పుడు 232వెగావాట్లతో కూడిన ప్లాంట్స్‌ను ఏర్పాటు చేయన్నుట్లు తెలిపారు.ఈ నెల 25లోగా టెండర్లు దాఖల్ చేయాలని సదరు సంస్థలకు సూచించారు.ఈ సమావేశంలో సింగరేణి అధికారులు, టెండర్ల దాఖలు చేసేందుువచ్చిన వివిధ సంస్థలప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభను చాటాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి(ఎస్‌జిఎఫ్) పాఠశాలల క్రీడలను మంగళవారం ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు ప్రారంభించారు. క్రీడల్లో ప్రతిభను చాటాలన్నారు. విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సామినేని శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, మిరాజుద్దీన్, వెంకటేశ్వర్లు, ప్రకాష్, నాగేశ్వరరావు, సరళాదేవి, సునీత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన బార్ సభ్యులు

దమ్మపేట, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): హైకోర్టు న్యాయమూర్తి, కొత్తగూడెం జిల్లా పోర్టు పోలియో జడ్జి అయిన జస్టిస్ కె లక్ష్మణ్‌ను బార్ అసోసియేషన్ సభ్యులు కలవడం జరిగింది. ఈ క్రమంలో త్వరలో దమ్మపేట కోర్టు ప్రారంభోత్సవానికి రావల్సిందిగా ఆయనను ఆహ్వానిస్తూ శాలువాతో సత్కరించారు. కాగా డేట్ ఫిక్స్ అయిన తర్వాత తప్పక వస్తానని హామీ ఇచ్చారు. ముందుగా దమ్మపేట కోర్టు షిఫ్టింగ్ ఫైల్ ప్రగతి గురించి హైకోర్టు గౌరవ రిజిస్ట్రర్ జనరల్ కలిసి విషయాలు తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించి హైకోర్టు న్యాయమూర్తులు సభ్యులుగా నియమింపబడ్డ అప్రూవల్ కమిటీ



వారు ఇల్లందులో ఉన్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును దమ్మపేటకు మార్చుటకు అనుమతించినట్లు తెలిపారు. ఇందుకు గాను హైకోర్టు వారు తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. తదుపరి ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని హైకోర్టు వారికి తెలియజేయనున్నారు. ఆ వెంటనే కోర్టు ప్రారంభానికి హైకోర్టు వారు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఇందుకు చర్యలు చేపట్టవల్సిందిగా కోరడం జరుగుతుంది. ఈ ప్రోసెస్ అంతా 10, 15 రోజుల సమయం పట్టనుందని బార్ సభ్యులు తెలిపారు. కోర్టు షిఫ్టింగ్ ప్రోసెస్‌లో కొత్తగూడెం ప్రధాన న్యాయమూర్తి వసంత బాటిల్ కృషి అదే విధంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల కృషి అమోఘమైనదని అన్నారు.




## అత్తులూరి సేవా పురస్కారం



దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 12,(ప్రభాతవార్త): వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అత్తులూరి జోన్ పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట, పట్వారిగూడెం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు జోన్ చైర్మన్ అత్తులూరి పురుషోత్తమరావుకు సేవా పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషల్ డైరెక్టర్ ఎర్రం సుజాత విశిష్ట అతిథిగా, కో ఆర్డినేటర్ జంగాల రాము, భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం జిల్లా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ ధార మల్లికార్జునరావు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మండలాల పరిధిలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విశిష్ట సేవా కార్యక్రమాలు నిర్వహించిన వాసవిక్లబ్ ప్రెసిడెంట్‌లను అభినందిస్తూ మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సేవా సేవా కార్యక్రమాలను నిర్వహించిన దమ్మపేట అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణ, అశ్వారావుపేట అధ్యక్షులు బీమకుర్తి సుబ్బారావు, పట్వారిగూడెం అధ్యక్షులు పరిటాల నాగ చక్రధర్‌రావులకు షీల్డ్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో బచ్చు రవి, దేమనేని శ్రీనివాసరావు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో కామ్రేడ్ సయ్యద్ మియాజానీ స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు సయ్యద్ సలీం మియాజానీ స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ 1947 సెప్టెంబర్ 11న కమ్యూనిస్టు పార్టీ నాయకులు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. ఆ పోరాటంలో దాదాపు 4500ల మంది రక్తదర్పణం చేయడం వలన లక్షల ఎ కరాల భూమిని పేదలకు పంచడం జరిగిందన్నారు. ఆ నాటి నుండి నేటి వరకూ ఎర్రజెండా నిరుపేదలకు, కార్మికులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందని అన్నారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, సయ్యద్ రఫీ, చీపుర్ల సత్యవతి, రిజ్వానా, నిర్మల, సైదా, అబ్బాస్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

2వ రోజుకు చేరిన అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె

## సమస్యలు పరిష్కరించేంతవరకూ సమ్మె కొనసాగుతుంది



అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): పలు డిమాండ్‌ల సాధనకై రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 2వ రోజుకు చేరుకుంది. ఈ సంద్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాట్యూటి సౌకర్యం కల్పించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సిడిపిఓ రోజారాణిలు అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడుతూ కేంద్రాల్లో కోడిగుడ్లు, బాలామృతం తదితర వస్తువులు పాడవుతున్నాయని కావున మానవతా దృక్పదంతో ఆలోచించి సెంటర్‌లను ఓపెన్ చేయాలని కోరారు. దీనిపై అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ మేము ముందుగానే సమ్మె నోటీస్ అందించడం జరిగిందని తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకూ సమ్మె విరమించే ప్రసక్తే లేదని అన్నారు. ప్రభుత్వ సొమ్ము తాము దుర్వినియోగం చేయడానికి రాలేదని సమస్యలు పరిష్కారం కోసం మాత్రమే సమ్మె చేపడుతున్నట్లు అంగన్‌వాడీ టీచర్‌లు తెలిపారు.

## గాలికుంట వ్యాధిపై అవగాహన



దమ్మపేట, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ గాలికుంట వ్యాధి నియంత్రణ అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. మండలంలోని గణేష్‌పాడు, నాగుపల్లి గ్రామాల్లో జరిగిన అవగాహన సదస్సులో వైద్యబృందం మాట్లాడుతూ ఆగస్టు 7వ తేదీ నుండి సెప్టెంబర్ 6వ తేదీ వరకూ మండలంలో జరిగిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల మీద రైతులకు అవగాహన కల్పించి టీకాలు చేయబడిన పశువుల నుండి రక్త నమూనాలు సేకరించడం జరిగిందన్నారు. ఈ రక్తనమూనాల నుండి వ్యాధి నిరోధక శక్తిని అంచనా వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డయాగ్నస్టిక్ ల్యాబ్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన ఎంపిపి



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మంగళవారం పలు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో గల స్టాక్ వివరాలను పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో పంచనామా చేస్తున్నారు. కాగా విషయం తెలుసుకున్న ఎంపిపి కేంద్రాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో కేంద్రం వద్ద గల చిన్నారులకు ఎంపిపి చాక్లెట్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెను వీడి విధుల్లో చేరాలని ఈ సందర్భంగా ఎంపిపి అంగన్‌వాడీ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రోజారాణి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఎల్‌డిసి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి తేజ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

వేములవాడ, (ప్రభాతవార్త): వేములవాడ పట్టణ స్వర్ణకారుల సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గిన్నెల శ్రీనివాస్ 14 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కార్యదర్శిగా కత్రోజు వెంకటేష్ 30 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు దుర్శెట్టి ప్రభాకర్, రవీందర్, విశ్వంలు ప్రకటించారు. అనంతరం గెలుపొందిన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన స్వర్ణకార సంఘం పెద్దలకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. అధ్యక్ష, కార్యదర్శులకు, పుర ప్రముఖులు, జువెలరీ షాప్ యాజమానులు ననుగుల ప్రసాద్, సంకపల్లి శ్రీను తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్‌వాడీ తాళాలు బ్రేక్

### - స్టాక్ పంచాయతీ కార్యదర్శులకు అప్పగింత



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 12, (ప్రభాతవార్త): అంగన్‌వాడీ సెంటర్లకు తాళాలు వేసి పలు డిమాండ్ల సాధనకై సిబ్బంది చేస్తున్న సమ్మెరెండవ రోజుకు చేరింది. ఈ నేపద్యంలో అంగన్‌వాడీ సెంటర్లలో ఉన్న స్టాక్ పాడవకుండా లబ్దిదారులకు అందాలనే ఉద్దేశ్యంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం సిడిపిఓ నిర్మలాజ్యోతి ఆధ్వర్యంలో సూపర్వైజర్ గంగాజలంమండల పరిధిలోని పలు అంగన్‌వాడీ సెంటర్ల తాళాలను పగులగొట్టి స్టాక్‌ను పంచాయతీ కార్యదర్శులకు అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటినుండి అనగా బుధవారం నుండి అంగన్‌వాడీ సెంటర్లు తెరిచే ఉంటాయని, పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణలో కొనసాగుతాయని, లబ్దిదారులు వినియోగించుకోవాలని కోరారు.

## 14 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

దమ్మపేట, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకూ అనగా మూడు రోజుల పాటు మండల స్థాయి క్రీడా పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో జరిగే ఈ పోటీల్లో అండర్ 14, అండర్ 17 బాలురు, బాలికలకు పలు రకాల క్రీడలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# స్థానిక ఆదివాసీ బిడ్డకు అవకాశం ఇవ్వండి...

## ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేశా...

### విలేకరుల సమావేశంలో కల్తీ రాంప్రసాద్




కారేపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :

రాబోయే ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో స్థానిక ఆదివాసీ బిడ్డకు బీజేపీ తరుపున అభ్యర్థిగా అవకాశం ఇవ్వండని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ అన్నారు. కారేపల్లిలో గల బీజేపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... గతంలో బీజేపీ పార్టీ తరుపున జడ్పీటీసీ ఎన్నికలలో పోటీ చేయగా 3,500కు పైగా ఓట్లు లభించాయని అన్నారు. ఇటీవల కాలంలో నియోజకవర్గంలో అన్ని మండలాల్లో బీజేపీ పార్టీ బలోపేతంగా తయారైందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో వైరా గడ్డ మీద ఎగిరేది కాషాయ జెండానే భారతీయజనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ అన్నారు. ఈ నెల 9వ తేదీన భారతీయ జనతా పార్టీ తరుపున వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని రాష్ట్ర పార్టీకి ధరఖాస్తు అందజేశానన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో సైతం వైరా నియోజకవర్గ నుంచి నామినేషన్ వేసినా, పార్టీ నిర్ణయం ప్రకారం అప్పుడు పోటీ చేసిన అభ్యర్థికి మద్దతు తెలిపి ప్రచారం నిర్వహించానన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు విధిగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ మండలంలో భాజపాను బలోపేతం చేయడం కోసం మండల పార్టీ దిశా నిర్ధేశ్యంతో శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు. నీ విధేయతను గమనించిన రాష్ట్ర జిల్లా నాయకత్వం జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందని ఆ పోటీలో మండల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 3500ఓట్లతో తృతీయ స్థానంలో భాజపా అభ్యర్థిగా నిలిచానన్నారు. ఈ ఎన్నికలు పరిశీలిస్తే నా అబ్యర్థిత్వాన్ని మండల ప్రజలు, పార్టీ శ్రేణులు, ఆదివాసీలు ఏ విధంగా మద్దతు తెలిపారో అర్ధం అవుతుందన్నారు. అనేక సందర్భాలలో ఆదివాసీ సమస్యల పైన పోరాడి నిత్యం ప్రజా జీవితంలో ఉన్నానన్నారు. రాబోయే ఎన్నికల్లో సైతం ఎమ్మెల్యేగా భాజపా అభ్యర్థి గెలుస్తాడనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. వైరా నియోజకవర్గానికి మొత్తం 14మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారని ఈ అందరిలో నేను మాత్రమే స్థానికుడిగా ఉన్నానన్నారు. భాజపా అభ్యర్థిగా ధరఖాస్తు చేసిన విషయం ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా తెలియడంతో అన్ని మండలాల్లో ఉన్న ప్రజలు, ఆదివాసీలు, పార్టీ శ్రేణులు మద్దతు తెలపుతున్నారన్నారు. ధరఖాస్తు సమర్పించేందుకు మండల, జిల్లా నాయకత్వం మద్దతు తెలిపిందన్నారు. కేంద్ర కమిటీ సైతం వైరా నియోకవర్గంలో గతంలో చేసిన సేవలను పరిగణలోకి తీసుకొని ప్రస్తుతం అభ్యర్థిత్వాన్ని పరిశీలించిందన్నారు. వైరా నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఖాయమని, అందులో గెలిచేది క కాషాయ జెండా నేనని అన్నారు. స్థానికుడిగా ఉన్న తనకు ప్రజలందరూ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చిరునోముల రామారావు, ప్రదీఫ్, మండల అధికార ప్రతినిధి తురక నారాయణ, ఉపాధ్యక్షులు ఈసం భాస్కర్, నాయకులు తాళ్ళూరి రాంబాబు, చీమల శ్రీను పాల్గొన్నారు.




## మెడికల్ విద్యార్థి వంశీకిరణ్‌కు ఆర్థిక సహాయం



వైరా,సెప్టెంబర్12,ప్రభాతవార్త:

6వ వార్డు పరిధిలోని లీలాసుందరయ్య నగర్‌కు చెందిన వేమూరి సత్యనారాయణ, స్వరూపరాణి దంపతుల కుమారుడు సుధీర్, అజయ్ సౌజన్యంతో నిరుపేద మెడికల్ విద్యార్థి ఆదూరి వంశీకిరణ్‌కు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఆదూరి నారాయణ, రాణి దంపతుల కుమారుడు ఆదూరి వంశీకిరణ్ అన్నపురెడ్డి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో చదువుకొని మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ఆదూరి వంశీకిరణ్ వైద్య విద్యను అభ్యసించడానికి వేమూరి సత్యనారాయణ, స్వరూపరాణి దంపతులు ప్రతి సంవత్సరం రూ.5వేలు చొప్పున 5 సంవత్సరాల పాటు ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమూరి సత్యనారాయణ, మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, సభ్యులు విసన్నపల్లి కృష్ణ, ఆదూరి నారాయణ, ఆదూరి వంశీకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాత లింగాల గ్రామంలో బుధవారం ఉదయం 10గంటలకు టీపీసీసీ, డీసీసీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి ఆదేశానుసారం హైదరాబాదులోని తుక్కగుడా వద్ద ఈ నెల 17న నిర్వహిస్తున్న విజయభేరి సభ విజయవంతంపై మండల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మంగళవారం తెలిపారు.మండల నాయకులు,ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ముచ్చర్లలో ముమ్మరంగా క్లోరినేషన్



కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్లలో సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై మంగళవారం ఇంటింటా అవగాహన కల్పించారు.ముమ్మరంగా క్లోరినేషన్ కూడా నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని, తాజా ఆహార పదార్ధాలను తీసుకోవాలని కోరారు.రాత్రివేళ్లలో నిద్రించే సమయంలో దోమతెరలు గానీ, దుప్పటిగాని వాడాలని కోరారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు.ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు.ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం వలన వ్యాధులు దరి చేరవన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీపనులపై గ్రామ సభ

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

కొండమల్లేపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహించారు. ఈసమావేశంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల ఆడిటింగ్‌ను చర్చించారు. గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనుల గురించి డిఆర్‌పి శ్రీనివాస్ వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి చెనగోని శివగౌడ్, ఈసి రాజు, ఎపిఓ రామచంద్రయ్య, టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్, ఈవో వీరబాబు, పంచాయితీ సెక్రటరీ సరస్వతి, వార్డు సభ్యులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ విజయాన్ని ఏ శక్తులూ అడ్డుకోలేవు...



కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ గెలుపును ఏ శక్తులూ అడ్డుకోలేవని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జీ గండమాల చందర్‌రావు, నాయకులు కన్నమాల రాంబాబు, అజ్మీర కుమార్, ముప్పాల రాము, చిప్పలపల్లి పుల్లయ్య అన్నారు.హరిప్రియ నాయక్ విజయానికై మంగళవారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రానున్న ఎన్నికల్లో వార్ వన్ సైడేనన్నారు.115మంది అభ్యర్దులను ఒకే రోజు ప్రకటించి ఎన్నికల శంఖరావాన్ని పూరించిన కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ము, ధైర్యం కాంగ్రెస్, బీజేపీలకు లేవన్నారు.సంపదలు సృష్టించి పేదలకు పంచడమే కేసీఆర్ పాలసీ అని పేర్కొన్నారు.ఒకే రోజున నాలుగున్నర లక్షల ఏకరాల పోడు భూములకు సీఎం కేసీఆర్ పట్టాలు ఇచ్చారని,గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు.నియోజకవర్గంలో గతంలో ఏ ఎమ్మెల్యేలు చేయని, సాధించని అభివృద్ధిని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ చేశారని, అత్యధికంగా పోడు భూములకు పట్టాలను ఇప్పించారన్నారు.హరిప్రియ గెలుపును అడ్డుకునే దమ్ము ఎవ్వరికి లేదని వారు స్పష్టం చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి.

కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

కామేపల్లి పంచాయితీలో డ్రైడేను మంగళవారం నిర్వహించారు. ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీఓ జీవీఎస్, డాక్టర్ నెల్లూరి చందన సూచన మేరకు ఇన్‌ఛార్జీ సర్పంచ్ అజ్మీర అర్జున్, ఇన్‌చార్జీ ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య,పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ సారధ్యంలో సిబ్బంది డ్రైడే కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు. చెత్తసేకరణ, సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు.సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముందు జాగ్రత్త చర్యలను తీసుకొని వ్యాధులను తరిమేయాలని కోరారు.తహాశీల్దార్ కార్యాలయం ఆవరణంలో క్లీనింగ్ పనులు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది అజ్మీర రమేష్,పెరుగు శ్రీను,కన్నెబోయిన హనుమంతరావు,శీలపాక శేషయ్య,అజ్మీర నవీన్,అజ్మీర భక్తియా,ఆశా కార్యకర్తలు కొర్ర నీల,వాంకుడోత్ విజయ,రేఖ,నాగలక్ష్మీ,రాంబాయి,గమ్మి పాల్గొన్నారు.

## 15న మోడల్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

కారేపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :

కారేపల్లిలో తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్ మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీపీ, బైపీసీలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 15న స్పాట్ అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ మహ్మద్ అక్తర్జుమాన్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 15వ తేదీన ఒరిజనల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని కోరారు.

## మండల అంబేద్కర్ యువజన సమాఖ్య కమిటీ నియమకం

కారేపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



డా॥ అంబేద్కర్ యువజన సమాఖ్య కారేపల్లి మండల కమిటీని నియమించారు. దీనికి సంబంధించి మంగళవారం జిల్లా అధ్యక్షులు అశోక్, డీఎస్పీ నుండి నియామక పత్రాలను అందుకున్నారు. మండల అధ్యక్షులు మర్సకట్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎర్రబోతు సందీప్, ప్రధాన కార్యదర్శిగా గుండమల్ల కార్తీక్‌కుమార్, కార్యదర్శిగా పెండ్ర రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గొల్లమందల విజయ్‌కుమార్‌తో పాటు మరో 5గురిని నియమించారు.

## తీసిన కందకాన్ని పూడ్చిన పలువురు

కారేపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో ఓ ప్రైవేట్ స్థలంలో రహదారి విషయమై నెలకొన్న వివాదం ఫలితంగా రహదారికి తీసిన కందకాన్ని మంగళవారం స్థలం విక్రయించిన వ్యక్తితో పాటు పలువురు రైతులు కందకాన్ని పూడ్చి రహదారిని పునరుద్ధరించారు. కారేపల్లి గ్రామానికి చెందిన పోతు నర్సయ్య అనే వ్యక్తి తన స్వాధీనంలో ఉన్న భూమిని కొన్ని సంవత్సరాల క్రితం కారేపల్లికి చెందిన ప్రముఖ వ్యాపారికి విక్రయించారు. ఆ మార్గం గుండానే కొద్ది దూరంలో వెలుగు కార్యాలయం పనిచేస్తుండడంతో పాటు ఎక్సైజ్ కార్యాలయం నిర్మాణం జరుగుతుంది. అయితే ఆ వ్యాపారి కుటుంబ సభ్యులు మా భూమికి సంబందించి ఏలాంటి రహదారి ఇవ్వలేదని మా స్వాధీనంలోనే ఉందని వేసిన రహదారి మార్గానికి కందకం త్రవ్వారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంకు సంబంధించిన రైతులు స్థలం విక్రయించిన యజమానితో పాటు పలువురు మంగళవారం తీసిన కందకాన్ని పూడ్చారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

*- కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలి- రెండో రోజుకు చేరుకున్న అంగన్‌వాడీ కల్లూరు ప్రాజెక్ట్ సమ్మె*



*కల్లూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కల్లూరు మండల పరిషత్ కార్యాలయం ముందు రెండో రోజు సమ్మె భాగంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఐసిడిఎస్ ప్రారంభించి 48 సంవత్సరాలు అవుతుందని, రానున్న రెండు సంవత్సరాల్లో అర్ధ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న సమస్యలు ఇంత వరకు పరిష్కారం చేయటం లేదని, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఎక్కువ మంది ఉన్నారని వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత ఏమీ లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారని, తమ జీవిత కాలం ఐసిడిఎస్‌ను అంటిపెట్టుకుని పనిచేస్తున్న కార్యకర్తలకు ఏమీ ప్రయోజనం లేకుండా ఉండటం వలన పాలకులకు అనేక సార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోకపోవడం వలన, ఈ నిరవధిక సమ్మెకు దిగాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ అధికారులు గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు, వారి ఇష్టం మొచ్చినట్లుగా ప్రవర్తిస్తుంటే సహిస్తూ ఊరుకోమని, సమ్మె చేసే హక్కు ప్రతి ఒక కార్మికులకు ఉంటుందని, సమ్మెను నిషేదించటానికి ఏమైనా చెడగొట్టడానికి ప్రయత్నం చేసే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐటియూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ కొత్త పథకం పెట్టినా అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేయించుకుంటున్నారని, ఆసరా పెన్షన్ దగ్గర నుంచి కళ్యాణలక్ష్మి పథకం వరకు, కొత్త రకం యాప్ పెట్టి అంగన్‌వాడీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తక్షణమే ఈసీసీ యాప్‌ను పూర్తిగా రద్దు చేయాలని, అందరికీ ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పిస్తూ కనీస వేతనం రూ. 26 వేలు ఇచ్చి, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంకి గుర్తు చేశారు. తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, చర్చలకు పిలిచి, సమస్యల తక్షణమే పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తన్నీరు కృష్ణార్జునరావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మేరీ ప్రేమభాయ్, వాణిశ్రీ, బి. జ్యోతి, నిర్మల, వేమిరెడ్డి శ్రీదేవి, ప్రమీల, విఘ్నేశ్వరి, రాధా, సత్యవతి, భారతి, పద్మ, కల్లూరు, తల్లాడ మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.




## కోతుల బెడద నుంచి పంటలను, ప్రజలను కాపాడండి



*తల్లాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

విపరీతమైన కోతుల బెడద నుంచి పంటలను, ప్రజలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామపంచాయితీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, పశు సంవర్దక శాఖ సమన్వయంతో కోతుల పెరుగుదలను నియంత్రించి, రైతుల పంటలను కాపాడాలని, అలాగే గ్రామాల్లో కోతులు ఆహారం కోసం ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుని కోతుల బెడద నుండి రక్షణ కల్పించాలన్నారు. పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేసి సమస్యలకు పరిష్కారం చూపుతామని ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయిలూరి శేషారెడ్డి, అయిలూరి పిచ్చిరెడ్డి, వెంకట శేషారెడ్డి, ఆదినారాయణరెడ్డి, గుర్రాల చిన్న వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 14న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

*తల్లాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 14వ తేదీన స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం తల్లాడ సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, అర్హులైన పేదలందరికీ ఇల్లు, ఇళ్ళ స్థలాలు, దళిత బంధు, బిసి బంధు ఇవ్వాలని తదితర డిమాండ్లతో జరిగే ధర్నాలో అర్హులైన పేదలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, శీలం ఫకీరమ్మ, షేక్ మస్తాన్, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, ముచ్చింతల చెన్నయ్య, షేక్ నన్నే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఈఓ ఆకస్మిక తనిఖీ



*కల్లూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి కార్యాలయంలో ఎంపిడిఓ రవికుమార్ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ అప్పారావు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు పకట్బంధీగా నిర్వహించి, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని వీధులలో చెత్తా చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు చివరి తేది 20

*కల్లూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్లో ప్రవేశాలకు సెప్టెంబర్ 20వ తేది చివరి తేదీ అని కోఆర్డినేటర్ ఇస్మాయిల్ తెలిపారు. ఒకే సంవత్సరంలో చదువును పూర్తి చేసుకునేందుకు అవకాశం ఉందని, కావున ఇంటర్, టెన్త్ ప్రవేశాలకు ఆసక్తిగలవారు కల్లూరులోని విజ్ఞాన్ స్కూల్ కోఆర్డినేటర్‌ను సంప్రదించాలని, మరిన్ని వివరాలకు 99858 35115 ను సంప్రదించాలని ఆయన కోరారు.

## మాయ మాటలతో ప్రభుత్వం ఏర్పాటు భట్టి విక్రమార్క



*ముదిగొండ, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త :*

మాయల మాంత్రికుడు కేసీఆర్ అని ఎమ్మెల్యే భట్టి విక్రమార్క అన్నారు. మండల పరిధిలోని సువర్ణపురం గ్రామంలో మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవంద్రం నివాసంలో 2వ జోన్ ఇన్‌చార్జీలు కందిమల్ల వీరబాబు, మల్లెల అజయ్ అధ్యక్షతన బూత్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రతిపక్ష నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... మాయల మాంత్రికుడు కేసీఆర్ రాష్ట్ర ప్రజలను మాయజేసి అధికారంలోకి వచ్చాడన్నారు. రాష్ట్ర సంపదను పేదలకు చేరకుండా మాయజేశాడన్నారు. ఎన్నికల హామీలు తుంగలో తొక్కి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని, కేంద్రం, రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ మాత్రమే ఉందన్న అపోహ నుంచి తన పాదయాత్రతో కాంగ్రెస్ గెలిసే స్దితికి వచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే అమ్మహస్తం, బంగారు తల్లి, ఇందిరమ్మ ఇల్లు లాంటి పథకాలు అందజేసింది. కాంగ్రెషన ప్రభుత్వం అన్నారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, యంత్రాలతో పాటు ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెష్ దే అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావడానికి మాయలు చేస్తుందన్నారు. ఈ నెల 17న హైదరాబాద్‌లో జరిగే సీడబ్ల్యుఎస్ మహాసభకు అతరథ మహారాజులు హాజరు కానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్‌బాబు, మాజీ జడ్పీటీసీలు మందరపు నాగేశ్వరరావు, పసుపులేటి దేవంద్రం, మండలంలోని 13బూత్‌ల అధ్యక్షులు, మెంబర్స్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడిను జైలు నుంచి విడుదల చేయాలి

### సత్తుపల్లిలో నిరసన, ర్యాలీలు, దేవాలయాల్లో పూజలు



*సత్తుపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిపై అన్యాయంగా, అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి రాజమండ్రి జైలులో పెట్టారని, ఆయనను వెంటనే విడుదల చేయాలన నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నేతలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీలు చేయడంతోపాటు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడి అరెస్టును వ్యతిరేకిస్తూ బాబు ఆరోగ్యంగా ఉండాలని,తప్పుడు కేసుల నుండి ఆయన త్వరగా బయటకు రావాలని, సత్తుపల్లి, వేంసూరు మండలాలకు చెందిన తెలుగుదేశం



నాయకులు పోట్రు రామారావు, బొంతు భాస్కర్‌రావు, చెన్నకేశవ, నిమ్మగడ్డ సత్యనారాయణ, దొడ్డా సత్యనారాయణలు మరియు తెలుగు మహిళా నాయకురాళ్లు పోట్రు సరస్వతి, బొంతు విజయలక్ష్మి, రమ్యలు నల్ల బ్యాడ్జీలు ధరించి తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం నుండి ఎన్టీఆర్ నగర్‌లోని మెట్ట ఆంజనేయస్వామివారి దేవాలయానికి నిరసన ర్యాలీగా వెళ్లారు. అనంతరం మెట్ట ఆంజనేయస్వామివారి ఆలయంలో చంద్రబాబు నాయకుడు ఆయురారోగ్యాలతో ఉంటూ జైలు నుండి త్వరగా బయటకు రావాలని తెలుగు మహిళా నాయకురాళ్ల పోట్రు సరస్వతి, బొంతు విజయలక్ష్మిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్దకు ర్యాలీగా చేరుకొని సత్తుపల్లి, వేంసూరు మండలాలకు చెందిన దేశం నాయకులు మంచు శ్రీనివాసరావు, రాచర్ల చందు, మంగళ చెన్నకేశవ, వినుకొండ రమేష్, తిమ్మిటి రాంబాబు, ధార ప్రసాద్ తదితర దేశం నాయకులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు.

# 33మంది బాధిత కుటుంబాలకు కందాళ ఆర్థిక సాయం



*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*

ఇటీవల నేలకొండపల్లి మండలంలోని వివిద గ్రామాలలో పలు కారణాలతో మృతి చెందిన 33మంది మృతులకు సంభందించిన బాధిత కుటంబాలను మంగళవారం ౹ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి కుమార్తె కందాళ దీపిక పరామర్శించి, నగదు ఆర్థిక సహాయంను అందచేసారు. నాచేపల్లి, మంగాపురంతండా, అప్పలనర్సింహపురం, రాయగూడెం, బుద్దారం, చెరువుమాధారం, బైరవునిపల్లి, మూటాపురం, ముజ్జుగూడెం, సదాశివపురం గ్రామాలలో మృతి చెందిన 33మంది మృతులకు గాను ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయంను ఆమె అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మంగాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి సర్పంచ్ మండడి రాజేష్, బుద్దారం సర్పంచ్ సామినేని శిరీష, అమ్మగూడెం సర్పంచ్ గండు సతీష్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, పిన్నబోయిన కోటేశ్వరరావు, కోటి శ్రీనివాసరావు, సామినేని వాసు, గారపాటి నర్సింహారావు, కొండా కనకప్రసాదు, లింగం యలమంద, నల్లాని మల్లిఖార్జునరావు, నేరెళ్ళ నర్సింహారావు, పెద్దపాక వెంకటేశ్వరరావు, పగిడికత్తుల రాంబాబు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి: రమ్య



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా శిభిరంను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి వజ్జ రమ్య వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ శిభిరంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్దానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఇక్కడి ప్రభుత్వ హస్పిటల్ నందు ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా శిభిరంను మహిళా వైద్యురాలు డాక్టర్ నాగమణి నిర్వహిస్తారని ఆయన చెప్పారు. 18ఏళ్ళు పైబడిన ప్రతి మహిళకు ఉచిత పరీక్షలు, క్యాన్సర్‌కు సంభందించిన (నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్) పరీక్షలు, మూత్రనాళంకు సంభందించిన పరీక్షలు, యుటిఐ, రుతుస్రావ సమస్యలు, మోనోపాస్, లైంగిక వ్యాధులు, సూక్ష్మ పోషకాల లోపాలు, మహిళల ఆరోగ్య సమస్యలకు సంభందించిన పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. అనుమానిత తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్న వారిని ఆర్‌బిఎస్‌కే వెహికిల్ ద్వారా జిల్లా కేంద్రంలోని హస్పిటల్‌కు పంపించి అక్కడ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించి మందులు ఇస్తారని, అదే వెహికిల్ ద్వారా వారి గ్రామాలకు పంపిచనున్నట్లు ఆయన చెప్పారు. ఈ అవకాశంను మహిళలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ ఆరోగ్య మహిళా శిభిరంలో మొత్తం 62 మంది మహిళలకు వైద్య పరీక్షలు చేయగా అందులో అనుమానిత అనారోగ్య కారణాలతో ఉన్న పది మంది మహిళలను జిల్లా ఆసుపత్రికి పంపారు. ఈ సమాశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, స్దానిక పిహెచ్‌సి వైద్యాధికారి ఆర్.శ్రావణ్‌కుమార్, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ నాగమణి, డాక్టర్ నిరోషా, ఎంఎల్‌హెచ్‌పిఎస్ అనూష, ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్స్ చంద్రశేఖరరావు, వీరన్న, తిరుమలమ్మ, కొండలరావు, ఏఎన్ఎంలు యశోద, జ్యోతి, బివి రమణ, నాగమణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిరవధిక సమ్మెకు

# రాజకీయ పక్షాలు,ప్రజా ప్రతినిధుల మద్దతు

*కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

అంగన్వాడీలు తమ సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని కోరుతూ కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్డులో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసు వద్ద 2వ,రోజు మంగళవారం సమ్మె నిర్వహించారు. సమ్మెకు సీపీఎం, కాంగ్రెస్, ఏఐటీయుసీ, న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాలు బుధవారం సంఘీభావం తెలిపాయి. శిబిరాన్ని సందర్శించి సంఘీవం తెలిపిన అనంతరం వారు మాట్లాడుతూ పోరాటాలకు, న్యాయమైన కోరికలు పరిష్కారం అయ్యేంతవరకు అండగా ఉంటామని అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు





కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని, పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని, 60సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్‌మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం రూ.5లక్షలు చెల్లించాలని, సమ్మె నోటీసులో తెలియజేసిన ఇతర డిమాండ్స్ అన్నింటిని పరిష్కరించాలని అన్నారు.

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సీఐటీయు, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, జడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాధవత్ శ్రీనివాస్, పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, సీఐటీయు మండల, జిల్లా నాయకులు కె.నరేందర్, అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులు సీఐటీయు దుగ్గి పాపారాణి, నాగమణి, అంగన్వాడీ ఏఐటీయుసీ జిల్లా నాయకులు పద్మ, ఎన్‌డి ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, విజయ్‌కుమారి, ఆదిలక్ష్మి, వెంకటలక్ష్మి, సరిత, పద్మావతి, సత్యవతి, మహాబూబీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.




## సైదులు మృతి సిపిఎంకు తీరని లోటు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*



సిపిఎం నాయకుడు పోలంపల్లి సైదులు మృతి పార్టీకి తీరని లోటని మండల సిపిఎం కార్య దర్శి కేవి రామిరెడ్డి వెల్లడించారు. మంగళవారం బైరవునిపల్లి గ్రామ సిపిఎం నాయకుడు పోలంపల్లి సైదులు (50) అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు సైదులుకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. రామిరెడ్డి సైదులు భౌతికకాయం పై ఎర్రజండా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు పోలంపల్లి నాగేశ్వరరావు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శి పెదపాక భాస్కరరావు, గ్రామ పెద్దలు పెదపాక నారాయణ, కాసాని వీరస్వామి, పెదపాక మల్లేశ్వరరావు, పసుపులేటి నారాయణ, పెదపాక వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

ఈ నెల 17వ తేదీన విశ్వకర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నేలకొండపల్లి మండల విశ్వకర్మ సంఘం కన్వీనర్ తుడిమల్ల ఉపేంద్రచారి డిమాండ్ చేసారు. మంగళవారం నేలకొండపల్లి నందు జరిగిన సమావేశంలో ఉపేంద్రచారి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిలో భాగంగా ఈ నెల 17వ తేదీన నేలకొండపల్లి నందు విశ్వకర్మ భగవానును ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిసి జేఏసి పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, సంఘం నాయకులు తోగాటి నాగాచారి, కంది రామకృష్ణచారి, మల్లెల నాగబ్రహ్మాచారి పాల్గొన్నారు.

## మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ఆరోగ్య లక్ష్మీ




*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో మహిళల సంపూర్ణ ఆరోగ్య సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య లక్ష్మిని అమలు చేస్తుందని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ అన్నారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు. మండల పరిధిలోని సుబ్లేడు ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని చేస్తున్నామని సుమారు 57రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మహిళలకు ఉచితంగా మందులు అవసరమైన శస్త్ర చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల మహిళలు ఈ అవకాశాన్ని ప్రతి మంగళవారము ఉపయోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్దానిక ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, ఎంపీవో రాజేశ్వరి, వైద్యారధికారి వసుందర, స్దానిక సర్పంచ్ సంజీవయ్య, స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- మాల్ ప్రాక్టిస్‌కు అవకాశం లేకుండా చూడాలి
- 37 కేంద్రాలు... 8717 మంది అభ్యర్థులు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- అభ్యర్థుల కోసం డీఈవో కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు
- అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల






కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 12 – ప్రభాతవార్త:

ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా టెట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న టెట్ పరీక్ష నిర్వహణపై మంగళవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, రూట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో టెట్ పరీక్ష నిర్వహణకు 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్ష నిర్వహనకు సీటింగ్ ప్లాంట్ తయారు చేయాలని అన్నారు. ఈనెల 15వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో పేపర్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉదయం నిర్వహించే మొదటి పేపర్ పరీక్షకు 37 కేంద్రాలు, సాయంత్రం నిర్వహించే పరీక్షకు 29 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, భద్రాచలంలలో ఏర్పాటు చేసిన 37 పరీక్ష కేంద్రాల్లో 8717 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెంలో 16 కేంద్రాలు, పాల్వంచ మున్సిపాలిటీలో 6 కేంద్రాలు, మణుగూరులో 8, భద్రాచలంలో7 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పరీక్ష నిర్వహణకు 380 మంది ఇన్విజిలేటర్లు, 148 మంది హాల్ సూపరింటెండెంట్లు, 37 మంది శాఖా పరమైన అధికారులు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 9 రూట్లకు 9 మంది రూట్ అధికారులు, 9 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులను నియమించినట్లు చెప్పారు. ప్రతీ కేంద్రంలో సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని, సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగినన్ని మందులను సిద్ధంగా ఉంచాలని అన్నారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబడవని, నిశిత పరిశీలన తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని చెప్పారు. టెట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సలహాలు, సందేహాలు ఉంటే డీఈవో కార్యాలయం హెల్ప్ డెస్క్‌ను కానీ కంట్రోల్ రూమ్ నంబర్ సాయికృష్ణ – 9396654181 నంబర్‌కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో రవీంద్రనాథ్, డీఈవో వెంకటేశ్వర చారీ, పరీక్ష నిర్వహన సహాయ కమీషనర్ మాధవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ప్రచార కార్యదర్శిగా వల్లోజి శ్రీనివాసరావు

ఖమ్మం, ప్రభాతవార్త



ఖమ్మం జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ప్రచార కార్యదర్శిగా జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంలో అదనపు అధిగారిగా పనిచేస్తున్న వల్లోజి శ్రీనివాసరావును నియమి స్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.శ్రీనివా సరెడ్డి తెలిపారు. మంగళవారం ప్రచార కార్యదర్శిగా నియమితులైన వల్లోజి శ్రీనివాసరావుకు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ ఎస్.కె.జానిమియా, ఖమ్మం పట్టణ అధ్యక్షులు నయింపాషా, కోశాధికారి శేషు ప్రసాద్, సంజయ్,మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషశ్రీ, సుధారాణి, కృష్ణకుమారి, మంజుల,శారద, లావణ్య, వెంకన్న, రామకృష్ణ,సాధిక్ అలీ, నరేష్, సుమంత్, శంకర్, రాజు అభినందనలు తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనది

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



ప్రజాస్వామ్యంలో పవిత్రమైనది, ఎంతో విలువైనది ఓటు హక్కు అని, 18సంవత్సరాలు వయస్సు పూర్తి అయిన యువతి యువకులు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. మంగళవారం ఎస్ఆర్ అండ్ బి జీఎన్ఆర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం స్పెషల్ సమ్మరి రివిజన్ జరుగుతున్నట్లు ఈ నెల 19వరకు ఓటు హక్కును ధరఖాస్తుకు అవకాశం ఉన్నట్లు ఆయన అన్నారు. ఇంకనూ ఓటరుగా నమోదు కాని వారుంటే, వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు తమ మొబైల్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ డౌన్‌లోడు చేసుకోవాలని, ఇదివరకు నమోదైె, ఓటు హక్కు పొందిన వారు తమ ఓటు ఉందో... లేదో... చెక్ చేసుకోవాలని, ఒకవేళ లేకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని అన్నారు. వచ్చే 1 అక్టోబర్ నాటికి 18సంవత్సరాలు నిండువారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఓటరుగా నమోదుకు పోర్టల్ మీ సేవ లేక ఫారం–6 ద్వారా ధరఖాస్తు ఫారాలు కళాశాలల్లో అందుబాటులో ఉంచినట్లు, అధ్యాపకులు ఈ దిశగా తమ కళాశాలలో అర్హతగల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరిశంకర్, కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకిరుల్లా, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సీహెచ్ స్వామి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.





# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీలకు ఆహ్వానం

కొత్తగూడెం, సెప్టెంబర్ 12 – ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు 11 రోజుల జరిగే శ్రీ గణపతి నవరాత్ర బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. వారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదే విధంగా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ వినీత్, అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా రెవెన్యూ అధికారి ఎంవీ రవీం ద్రనాథ్, డీపీఆర్వో శ్రీనివాస్, డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్, త్రీటౌన్ సీఐ మురళీలకు ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సులోచన, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, నగర మేయర్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 37వ డివిజన్ పాత మున్సిపల్ కార్యాలయం బస్తీ ప్రాంగణం నందు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర మాట్లాడుతూ.. ఆరోగ్య మహిళ అనే కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా ప్రవేశపెట్టిందని, రాష్ట్రంలో ప్రతి మహిళా ఆరోగ్యంతో ఉండాలన్న ఉద్దేశంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే కొన్ని రేకాల సమస్యలకు వైద్యం అందించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, మొహమాటం పడకుండా వారికి ఉన్నటువంటి సమస్యలను వైద్య సిబ్బందికి తెలిపి పరీక్షలు చేయించుకొని చికిత్స పొంది ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో ఎవరికైనా మెరుగైన వైద్యం అవసరమైతే రెఫర్ చేయడం ద్వారా పెద్ద ఆసుపత్రిల్లో వారికి సాయం చేసేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్‌లు అందుబాటులో ఉంటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మాలతి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సైదులు, మెప్మా డిఎంఓ సుజాత, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ రీతు చౌదరి, డాక్టర్ లోహిత, డాక్టర్ ఇవాంజెల్, ఏఎన్ఎంలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కెరియర్ గైడెన్స్‌పై అవగాహన

**అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్**

ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



ప్రభుత్వ గిరిజన పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు జిల్లాలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ వెరిజన్ కంపెనీ నిర్మాణ్ సంస్థ రూపొందించిన మొబైల్ వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థుల వరకు కెరీర్ గైడెన్స్‌పై ప్రత్యేక అవగాహన కల్పించేందుకు వాహనం గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యాసంవత్సరం పూర్తి అయిన తర్వాత ఎంచుకోవాల్సిన మార్గాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణరెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ తిరుమలరావు, సీనియర్ కౌన్సిలర్స్ కె కలింగ, ఎం సాయిబాబా, సీహెచ్ ఉదయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.